

18 వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





బుధవారం 5 మార్చి 2025 పేజీలు 11


## నగర అభివృద్ధికి రాష్ట్ర
# ప్రభుత్వం పెద్ద పీట

- జిహెచ్ఎంసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మి
- బేగంపేట్ సర్కిల్‌లో రూ. 59.40 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన



హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):నగర అభివృాఎద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని విధాల సహకారాన్ని అందిస్తుందని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. బేగంపేట్ సర్కిల్ లో రూ. 59.40 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృాఎద్ధి పనులకు మంగళవారం ఎంపి ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి మేయర్ శంకుస్థాపన చేశారు. మోండా మార్కెట్ డివిజన్ లో మూడు స్థలాల్లో రూ. 32.50 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 25.50 లక్షల వ్యయంతో వి.డి.సి.సి రోడ్డు వేయడం, జీహెచ్ఎంసీ నర్సరీకి కార్బింగ్ అందించడం, ఈస్ట్ మారేడ్ పల్లిలో రూ. 1.40 లక్షల తో జీహెచ్ఎంసీ పార్కు-2 కాంపౌండ్ వాల్ మరమ్మతు పనులకు శంకు స్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ..

మిగతా 2లో

## విజన్ లేకుండా పాలన చేస్తున్న
# ముఖ్యమంత్రి

ఆరు హామీలను వెంటనే అమలు చేయాలి

రూ.10 పనికి 100 సార్లు అడగాల్సి వస్తుంది: ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



ఎల్బీనగర్ ,మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రాన్ని విజన్ లేకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నాడని, పది రూపాయల పనికి 100 సార్లు ప్రభుత్వాన్ని అడగాల్సి దుస్థితి ఏర్పడిందని మహేశ్వరం శాసనసభ్యురాలు, మాజీమంత్రి పటోళ్ల సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం సరూర్నగర్ డివిజన్ పరిధిలోని హుడా కాంప్లెక్స్ లో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున మంచినీటి సమస్య , డ్రైనేజీ వ్యవస్థ, శానిటేషన్‌లపై సమస్యల్ని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని

మిగతా 2లో

## స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో చేపట్టిన మరమ్మతు
# పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ఆఫ్జల్‌గంజ్‌లోగల స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో చేపట్టిన మరమ్మతు పనులను రానున్న వర్షాకాలంలోగా పూర్తి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశిం చారు. మంగళవారం ఆఫ్జల్‌గంజ్‌లోగల రాష్ట్ర కేంద్ర గ్రంథాలయంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి, గ్రంథాలయంలోని అన్ని విభాగాలను పరిశీలించారు. కేంద్ర గ్రంథాలయంలో రూ. 5.5 కోట్ల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులు పరిశీలించి ,పనులను త్వరితగతిన వర్షాకాలం రాకము ందే పూర్తి చేయాలని అధికారులను ఆదేశిం చారు. కేంద్ర గ్రంథాలయంలోని అన్ని రిజిస్టర్లను, టెక్స్ట్ బుక్స్ విభాగం,డిజిటల్ లైబ్రరీ,కంప్యూటర్స్, జిరాక్స్ మిషన్ ,పాఠ్య పుస్తకాలన

మిగతా 2లో

## నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో
# ఆక్రమణల తొలగింపు

- ఇందిరమ్మ ఫేస్ 2లో అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా
- మిమ్మల్ని ఓట్లు వేసి గెలిపిస్తే మమ్మల్ని నడిరోడ్డుకు ఈడుస్తారా..?
- ఆందోళనకు దిగిన ఇందిరమ్మ కాలనీ వాసులు





నిజాంపేట్ మేజర్ న్యూస్ : పోలీసు బందోబస్తు మధ్య నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మంగళవారం హైడ్రా ఆధ్వర్యంలో ఉదయం హైడ్రా ఇందిరమ్మ ఫేస్ 2 నుండి బాలాజీ కాలనీకి వెళ్ళే మార్గంలో ఉన్న ఆక్రమణలను నేలమట్టం చేసింది. అనుమతులు లేకుండా ప్రజా ప్రయోజనం కోసం వదిలిన స్థలాలను కలువుకొని నిర్మించుకున్న అక్రమ కట్టడాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. అయితే ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కూల్చివేతలు చేపట్టడంపై

మిగతా 2లో

# నిజాంపేట కార్పొరేషన్ పరిధిలో ఆక్రమణల తొలగింపు

**మొదటి పేజీ తరువాయి :**స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేశారు. మిమ్మల్ని ఓట్లు వేసి గెలిపిస్తే మమ్మల్ని నడిరోడ్డుకు ఈడుస్తారా..? అంటూ ఇందిరమ్మ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఇళ్లలో ఉండే సామాన్లు కూడా సర్దుకొనివ్వకుండా కూల్చివేశారని కన్నీళ్ళ పర్యంతమయ్యారు.

**రోడ్డునపడ్డ మా కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారు..?** రాజకీయాల కోసం మా జీవితాలను ఆగం చేయడం సరికాదని ఇందిరమ్మ కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డునపడ్డ మా కుటుంబాలకు ఎవరు న్యాయం చేస్తారని ప్రశ్నించారు. పైసా పైసా కోడబెట్టుకుని నిర్మించుకున్న తమ కలల సౌదాలు కళ్ళముందే నేలమట్టమయ్యాయని రోధించారు. సామాన్లు తీసుకుంటామని వేడుకున్న అధికారులు కనికరించలేదని, దీంతో తాము లక్షలాది రూపాయలు నష్టపోయామని పలువురు ఇందిరమ్మ కాలనీవాసులు బోరున విలపించారు.

**ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లను కూల్చుడేంది సామీ..** ఇందిరమ్మ రాజ్యంలో ఇందిరమ్మ ఇండ్లను కూల్చుడేందని ఆవేదన వ్యక్తం చేశారు. దమ్ముంటే రోడ్డుకు అడ్డంగా ఉన్నపెద్దల ఇండ్లను కూల్చాలని డిమాండ్ చేశారు. తామేమి చేయలేమని ధీమాతో ప్రభుత్వం తమ ఇబ్బందులు పాలు చేస్తుందని వాపోయారు. ఉన్నోడికో న్యాయం లేనోడికో న్యాయమా అంటూ.. పెద్దలు కడుతున్న భవంతులు రోడ్డుకు అడ్డు రానప్పుడు తాము ఏర్పాటు చేసుకున్న చిన్నచిన్న గుడారాల్లాంటి రేకుల రూములు ఎలా అడ్డు వస్తాయని ప్రశ్నించారు. చాలి చాలని ఇళ్ళల్లో సంవత్సరాల పాటు సంసారాలు చేశామని రూపాయి రూపాయి కూడా బెట్టి కొద్దీ ప్రాంతంలో రేకులు వేసుకుని జీవిస్తుంటే మ సంసారలపై కన్నుకొట్టిందా అంటూ ఇందిరమ్మ ఫేస్ 2 వాసులు శాపనార్థాలు పెట్టారు. బాలాజీ కాలనీలో అక్రమంగాపై అంతస్తులు నిర్మించిన , గృహ నిర్మాణ అనుమతులతో వాణిజ్య నిర్మాణాలు నిర్మించడం కూడా చట్ట వ్యతిరేకమమేనని పార్కింగ్ సదుపాయం లేకుండా బాలాజీ కాలనీలో నిర్మించిన



వాణిజ్య సముదాయాలు కూడా నేలమట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

**ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు..** బాలాజీ కాలనీలో ఉన్న అక్రమ వాణిజ్య నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలు కూడా కూల్చివే యాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వానికి, అధికారు లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాలాజీ హిల్స్ కాలనీ కమాన్ వద్ద రోడ్డుకు అడ్డంగా అధికారులు కూల్చిన సామాన్లను నడి రోడ్డులో వేసి బాధిత మహిళలు బైఠాయించారు.

# ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## చందానగర్ సర్కిల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు - డీసీ మోహన్ రెడ్డి




చందానగర్,మేజర్ న్యూస్ : చందానగర్ సర్కిల్ కార్యాలయం డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి అధ్యక్షతన పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... సర్కిల్ పరిధిలోని ప్రజలకు అనధికార ప్లాట్లు, లేఔట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం మరోసారి కల్పించిన లే అవుట్ రెగ్యులైజేషన్ (ఎల్ ఆర్ ఎస్) పథకాన్ని ప్రకటించిందని, దీనిపై ఫీజులో 25 శాతం రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని డీసీ మోహన్ రెడ్డి తెలిపారు. ఎల్ ఆర్ ఎస్ 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సర్కిల్ పరిధిలో 2020లో స్వీకరించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను మార్చి 31 2025 వరకు క్రమబద్ధీకరించు కోవాలని, ఫీజు చెల్లించిన వారికి 25 శాతం రాయితీ లభిస్తుందని తెలిపారు. ఫీజు చెల్లించేందుకు సర్కిల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తుదారుడికి సందేహాలుంటే ఎల్ఆర్ఎస్ హెల్ప్ డెస్క్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు. ఉదయం 09 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ సమావేశంలో శ్రీ ఈ నాగి రెడ్డి ఏసీపీ గారు, శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు టీ పి ఓ, చైన్మెన్ లు, జూనియర్ అసిస్టెంట్ లు, ఎన్ ఏ సి ఇంజనీర్ లు, సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వివాహమైన ఆరు నెలలకే బలవన్మరణం

## రాయదుర్గంలో సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య

రాయదుర్గం,మేజర్ న్యూస్ : రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగిని ఆత్మహత్య ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా తోర్మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) వుణేలోని ఎంబీఏ పూర్తి చేసి నగరంలోని సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తుంది. ఆమెకు అదే కంపెనీలో పనిచేస్తున్న మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీశ్ చంద్రతో పరిచయం ఏర్పడింది.ఆ పరిచయం కాస్త ప్రేమగా మారడంతో ఇద్దరూ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో అంగరంగ వైభవంగా వివాహం చేసుకున్నారు. పెళ్లయిన అనంతరం దేవిక, సతీశ్ ఇద్దరూ రాయదుర్గం పరిధిలోని ప్రశాంతి హిల్స్లో కావురం పెట్టారు. కానీ వారి ప్రేమ పెళ్లి ఎక్కువ రోజులు సంతోషంగా లేదు. కొద్దిరోజులకే ఇద్దరి మధ్య గొడవలు మొదలయ్యాయి. తరచూ ఏదో విషయంలో గొడవపడుతూనే ఉన్నారు.ఈ



క్రమంలోనే ఆదివారం రాత్రి 11 గంటలకు దేవిక, సతీశ్ చంద్ర గొడవపడ్డారు. దీంతో మనస్తాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియపెట్టుకుంది. సతీశ్ చంద్ర కూడా ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తర్వాత తిరిగి వచ్చాడు. ఆ తర్వాత దేవిక గది తలువులు పెట్టి ఉండటంతో గట్టిగా కొట్టి చూశాడు. కోపంతో లోపలి నుంచి గడియపెట్టి ఉండటంతో నిద్రపోయిందని భావించి తన గదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారుజామున లేచిన సతీశ్ చంద్ర మరోసారి దేవిక గది తలువులు తట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలువుకొట్టిని దేవిక తలువు తీయలేదు.ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా.. అప్పటికీ తలువులు తీయడంతో అనుమానం వచ్చిన సతీశ్ చంద్ర గది తలువులు కొట్టాడు. అయినా డోర్ తీయకపోవడంతో.. తలువులు బద్దలగొట్టి లోపలికి వెళ్లి చూడగా.. గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్కు ఉరేసుకుని కనిపించింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని ఘటనాస్థలిని పరిశీలిం చారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కట్నం కోసం తరచూ సతీశ్ చంద్ర వేధించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని దేవిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది.

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నేత తోటనాగేష్ మౌలాలి డివిజన్ కు చెందిన నాయకులతో వెళ్ళి మర్యాద పూర్వకంగా కలిశారు. –(మల్కాజిగిరి, మేజర్ న్యూస్:)



# నగర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట

**మొదటి పేజీ తరువాయి :** గత ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా ప్రజా పాలన ప్రభుత్వం గత నాలుగు నెలల్లో జీహెచ్ఎంసీకి 700 కోట్ల రూపాయల నిధులు విడుదల చేసిందని, ఇందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి నగర ప్రజల తరఫున, జీహెచ్ఎంసీ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని జోన్లలో అభివృద్ధి పనులకు గాను ప్రతి జోన్ కు రూ. 25 కోట్ల చొప్పున నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు జీహెచ్ఎంసీ నిరంతరం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటెల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్ దీపిక, డిప్యూటీ కమిషనర్, జీహెచ్ఎంసీ అధికారులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్టేట్ సెంట్రల్ లైబ్రరీలో చేపట్టిన మరమ్మతు పనులను వర్షాకాలంలోగా పూర్తి చేయాలి

**మొదటి పేజీ తరువాయి :**విభాగాలను పరిశీలించారు. పుస్తకాలు తెలుగులో ఉన్నాయా,ఇంకా ఏమైనా పుస్తకాలు కావాలని అయన చీఫ్ లైబ్రేరియన్ను అడుగగా కేంద్ర గ్రంథాలయంలో వివిధ భాషలకు చెందిన 5లక్షల 31వేల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. యు.పి.ఏస్సీ పరీక్షలకు సన్నద్ధం య్యే అభ్యర్థులకోసం వారికి కావల్సిన పుస్తకాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. వివిధ పోటీ పరీక్షలకోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ మాట్లా తగినన్ని పుస్తకాలు ఉన్నాయా అని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కదివరవన్,గ్రంథాలయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీహరి శంకర్,హెచ్.ఎం.డి.డి.ఈ అభిలాష్,గ్రంథాలయ చీఫ్ లైబ్రరీయన్,టిజివి రాణి,సీనియర్ లైబ్రెరియన్ కేసరి హనుమంతు,లైబ్రెరియన్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# విజన్ లేకుండా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి



**మొదటి పేజీ తరువాయి :**అధికారులకు సూచించారు. హుడా కాంప్లెక్స్ లోని పార్కులో మెయింటెనెన్స్ సరిగా లేదని, రాత్రి సమయంలో ఆకతాయిలు , పోకిరిలు పార్కులోకి రాకుండా చూడాలని అన్నారు. మహిళా భవనాన్ని ఈ నెలాఖరు వరకు పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియని, అధికారులను బాధ్యతగా పనిచేయించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 6 గ్యారంటీలు ఏవి అమలు కావడం లేదని,హామీలు అమలైనట్టు నగరం మొత్తం ఫ్లెక్సీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకుంటున్నారని అన్నారు. ఎలక్షన్ల సమయంలోనే రాజకీయాలు మాట్లాడాలని, తర్వాత అభివృద్ధి పై దృష్టి సారించాలని అన్నారు. కానీ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిరోజు ఎలక్షన్ ల సమయంలో మాట్లాడినట్టే మాట్లాడుతున్నారని, అలాకాకుండా ఇచ్చిన హామీలపై దృష్టి పెట్టి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యూత్ వింగ్ మాజీ అధ్యక్షుడు లోకసాని కొండల్ రెడ్డి, ధర్పల్లి అశోక్, సుశీల రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మహమ్మద్ ఇస్మాయిల్, సాలమ్మ, శృతి, సునీల్ యాదవ్, ఆకుల అరుణ్, రాజు యాదవ్ శ్రీనివాస్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు తదితరులు, పాల్గొన్నారు.

### మహిళా దినోత్సవ వేడుకలకు మాజీ డిప్యూటీ మేయర్కు ఆహ్వానం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మంగళవారం నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నిజాంపేట్ లో సప్తపది గార్డెన్స్ లో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన జరగనున్న మహిళా దినోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు చలసాని భారతి, శ్రీలత, పద్మ, సుజాత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# బహుళ విభాగ ఆవిష్కరణల ప్రోత్సాహానికి 'మూర్తి'

## • జాతీయ సైన్స్ దినోత్సవం నాడు శ్రీకారం • పరిశోధనా సంస్కృతికి పెద్దపీట

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: పరివర్తనాత్మక పరిశోధన సంస్కృతిని పెంపొందించే దిశగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గణనీయమైన ముందడుగు వేసింది.గీతం ప్రాంగణాలన్నింటిలో మల్టీడిసిప్లినరీ యూనిట్ ఆఫ్ రీసెర్చ్ ఆన్ ట్రాన్స్లేషనల్ ఇనిషియేటివ్స్( అనువాద చొరవలపై బహుళ విభాగ పరిశోధనా విభాగం)లను ఏర్పాటు చేసింది. జాతీయ సైన్స్ దినోత్సవం రోజు గీతం హైదరాబాద్ లో శ్రీకారం చుట్టుకున్న ఈ చొరవ విభిన్న రంగాలకు చెందిన పరిశోధకుల మధ్య సహకారాన్ని పెంపొందించడానికి,సాంప్రదాయ విద్యా సరిహద్దులను అధిగమించే సంక్లిష్ట సవాళ్లకు వినూత్న పరిష్కారాలను చూపేలా రూపొందించారు. శాస్త్రీయ విచారణను పెంపొందించడానికి, కొత్త ఆలోచనలను పెంపొందించడానికి గీతం యొక్క అంకితభావానికి నిదర్శనం ఈ మూర్తి పరిశోధనా కేంద్రం. గీతం హైదరాబాద్ ల్యాబ్ అత్యాధునిక శాస్త్రీయ పరిశోధనలో ముందంజలో ఉంది. మూడు ప్రధాన పరిశోధనా బృందాలు (ఔషధ రసాయన శాస్త్రం, జీవశాస్త్ర పరిశోధన, మెటీరియల్ సైన్స్) పరివర్తనాత్మక ప్రాజెక్టులలో చురుకుగా నిమగ్నమై ఉన్నాయి. ఔషధ ఆవిష్కరణలో పురోగతి: కొత్త చికిత్సా పరిష్కారాలను అభివృద్ధి చేసే ప్రయత్నాలకు మెడిసినల్ కెమిస్ట్రీ పరిశోధనా బృందం నాయకత్వం వహిస్తోంది. డెంగ్యూ జ్వరానికి



సమర్థవంతమైన చికిత్సలను అందించే లక్ష్యంతో, డెంగ్యూ ఎంజైమ్ ను లక్ష్యంగా చేసుకుని సంభావ్య నాన్-న్యూక్లియోసైడ్ లీడ్ లుగా ఆక్సిండోల్-5-సల్ఫోనామైడ్ ఆధారిత సమ్మేళనాలను ఆప్టిమైజ్ చేయడం ఆ బృంద ప్రాథమిక చర్యలలో ఒకటి. వారి సంచలనాత్మక పరిశోధనలో క్యాన్సర్ నిరోధక ఏజెంట్లు, యాంటిజెన్ లక్ష్యంగా ఉన్న క్యాన్సర్ చికిత్సల అభివృద్ధి కూడా ఉంది. ఇది తదుపరి తరం ఆంకాలజీ చికిత్సలకు మార్గం సుగమం చేస్తోంది. హోస్ట్-పాథోజెన్ పరస్పర చర్యలను అర్థం చేసుకోవడం-పరిష్కారాలు: అంటువ్యాధుల సంక్లిష్టతలను వెలికితీసేందుకు జీవశాస్త్ర పరిశోధన బృందాన్ని ఏర్పాటు చేశారు. క్షయ, మలేరియా పరాన్న జీవులలో హోస్ట్-పాథోజెన్ పరస్పర చర్యలను ఒక కీలక ప్రాజెక్ట్ పరిశీలిస్తోంది. వ్యాధి విధానాలపై మన అవగాహనను మెరుగుపరచడం, వినూత్న చికిత్సా వ్యూహాలను అభివృద్ధి చేయడం లక్షంగా పెట్టుకుంది. అదనంగా,ఈ బృందం రోగ నిరోధక విధానాలలో విప్లవాత్మక మార్పులు చేయగల లక్ష్య వ్యాక్సిన్ డెలివరీ వ్యవస్థలను అన్వేషిస్తోంది. వ్యవసాయం, ఆహార భద్రతలో క్లిష్టమైన సవాళ్లను పరిష్కరిం చడం, మొక్కల రక్షణ కోసం నానోఫెర్టిలైజర్లు, యాంటీ ఫంగ్ ఏజెంట్లను అభివృద్ధి చేస్తోంది.

**అధునాతన మెటీరియల్స్ లో ఆవిష్కరణలు:** వివిధ శాస్త్రీయ, పారిశ్రామిక డొమైన్ లలో సంభావ్య అనువర్తనాలతో కొత్త పదార్థాలపై పరిశోధనలో మెటీరియల్ సైన్స్ బృందం మార్గదర్శకంగా ఉంది. అధునాతన పదార్థాలను అభివృద్ధి చేయడంపై వారి దృష్టి నిలిపి, శక్తి నిల్వ, నానోటెక్నాలజీ, బయోమెడికల్ ఇంజనీరింగ్ వంటి రంగాలను మారుస్తుందని, అధిక పనితీరు గల పదార్థాలకు పరిష్కాలను చూపుతుందని విశ్వసిస్తున్నారు.మూర్తి ద్వారా, గీతం బేసిక్ సైన్స్, వాస్తవ-ప్రపంచ అనువర్తనాల మధ్య అంతరాన్ని తగ్గించే ప్రభావవంతమైన పరిశోధనలను చేపట్టడమే కాకుండా, పరిశోధనలో సహకారం యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెబుతోంది. జాతీయ విద్యావిధానం-2020కి అనుగుణంగా, గీతం విద్యార్థులను పరిశోధనలో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహిస్తోంది. కొత్త తరం సమస్య పరిష్కారాలను, ఆలోచనాపరులను ప్రోత్సహిస్తోంది. మూర్తి ప్రారంభంతో,కేవలం పరిశోధన మౌలిక సదుపాయాలలో పెట్టుబడి పెట్టడం కాకుండా, ఆవిష్కరణల భవిష్యత్తుకు బాటలు వేస్తోంది.

# హైదరాబాద్‌లో ప్రీమియం నివాసాలను అభివృద్ధి చేయనున్న జువారీ ఇన్‌ఫ్రావరల్డ్, గంగోత్రి గ్రూప్



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో మరో ప్రధాన ప్రాజెక్ట్‌కు నాంది పడింది. ప్రముఖ రియల్ ఎస్టేట్ డెవలపర్ జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ ఇండియా లిమిటెడ్ గంగోత్రి డెవలపర్‌లతో కలిసి ప్రీమియం నివాస ప్రాజెక్ట్ "జువారీ గంగోత్రి త్రిభుజ" ను ప్రకటించింది. కొల్లూరు మైక్రో మార్కెట్‌లో 9.4 ఎకరాల విస్తీర్ణంలో అభివృద్ధి చేయనున్న ఈ ప్రాజెక్ట్‌తో జువారీ ఇన్‌ఫ్రావరల్డ్ హైదరాబాద్ మార్కెట్‌లో తన కార్యకలాపాలను విస్తరించింది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో 1,730 విశాలమైన 3 4 బెడ్ రూములు అపార్ట్‌మెంట్లు, తొమ్మిది ఎత్తైన నివాస టవర్లు, గ్రాండ్ క్లబ్‌హౌస్, 50కి పైగా అగ్రశ్రేణి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి. ప్రాజెక్ట్ మొత్తం వ్యయం సుమారు రూ. 1,500 కోట్లు కాగా, అభివృద్ధి ప్రాంతం 5.3 మిలియన్ చదరపు అడుగులు. ప్రాజెక్ట్ కోసం రెరా అనుమతికి దరఖాస్తు చేసుకోగా, ఆమోదం లభించిన వెంటనే అమ్మకాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా జువారీ గ్రూప్ ప్రమోటర్ అక్షయ్ పొద్దార్ మాట్లాడుతూ, "హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందు తోంది. మేము సిమెంట్ పరిశ్రమ ద్వారా ఈ నగరంలో మా ప్రయాణాన్ని ప్రారంభించగా, ఇప్పుడు అత్యాధునిక నివాస ప్రాజెక్టుల ద్వారా నగర అభివృ ద్ధికి సహకరించేందుకు కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు. జువారీ ఇన్‌ఫ్రా వరల్డ్ సీఈఓ, డైరెక్టర్ అలోక్ బెనర్జీ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో వేగంగా మారుతున్న పట్టణ జీవనశైలికి అనుగుణంగా ఆధునిక, సురక్షితమైన, పర్యావరణహిత నివాసాలను అందించడమే మా లక్ష్యం" అన్నారు.అలాగే గంగోత్రి గ్రూప్ మేనేజింగ్ పార్టనర్ కె. మధురం రెడ్డి మాట్లాడుతూ, "ఈ ప్రాజెక్ట్ 76శాతం కార్నర్ యూనిట్లతో డిజైన్ చేయబడింది. 1 లక్ష చదరపు అడుగుల క్లబ్‌హౌస్, హై-స్పీడ్ ఎలివేటర్లు, హోమ్ ఆటోమేషన్ సౌకర్యాలు ఇందులో ఉంటాయి. అలాగే, ఓఆర్ఆర్ - ఎగ్జిట్ 2 నుండి కేవలం 2 నిమిషాల దూరంలో ఉండటంతో, ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఇతర వ్యాపార కేంద్రాలకు అద్భుతమైన కనెక్టివిటీ అందుబాటులో ఉంటుంది" అని వివరించారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : పట్నంలో పాలమూరు బిడ్డలు సౌజన్యంతో వాసన్ ఐ కేర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మ బండ లోని పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం కార్యాలయంలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్నంలో పాలమూరు బిడ్డలు సంక్షేమ సంఘం వ్యవస్థాపక సభ్యులు ఎంఏ. కరీమ్, గోపాస్ రవీందర్, కుమార్, గోపాస్ చంద్రశేఖర్, బంగారి శ్రీను, శ్రీకాంత్, వాసన్ ఐ కేర్ సిబ్బంది బాల శివ కుమార్, ఆప్తమాలజిస్ట్ జాకీర్, సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ నవ క్రాంతి పార్టీ నూతన మేనిఫెస్టో విడుదల

## ఘనంగా పార్టీ తొమ్మిదో వార్షికోత్సవ వేడుకలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షల మేరకే నేషనల్ నవ క్రాంతి పార్టీని స్థాపించామని వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో పార్టీ తొమ్మిదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ మేనిఫెస్టోను విడుదల చేశారు. పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఇంద్ర గౌడ, జాతీయ కార్యదర్శి లంక సిరి రాజ్ కుమార్, కార్యవర్గ సభ్యులు కర్నే రవిలతో కలిసి ఆయన మాట్లాడారు. రెండు తెలుగు రాష్ట్రాలలో ఓటుకు నోటు లేకుండా ప్రజా పాలన సాగించాలన్నదే తమ ధ్యేయమన్నారు. రెండు రాష్ట్రాలకు ఎస్సీ, ఎస్టీ ,బీసీలను ముఖ్యమంత్రిలను చేస్తామని అన్నారు. ఉచిత, విద్య, వైద్యం అందించడంతోపాటు రైతులకు గిట్టుబాటు ధర ,విత్తనాలు ,ఎరువులు సబ్సిడీపై సరఫరా చేస్తామని ప్రకటించారు. మహిళలకు నిరుద్యోగ యువతీ, యువకులకు స్వయం ఉపాధి కొరకు వడ్డీ లేని రుణాలు అందిస్తామని తెలిపారు. 60 ఏండ్లు దాటిన వృద్ధులకు నేరుగా ఇంటి వద్ద వైద్య సదుపాయం కల్పిస్తామని హామీ ఇచ్చారు.



IN THE COURT OF THE HON' BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL.JUDICIAL MAGISRATE OF FIRST CLASS, RANGA REDDY DISTRICT, AT: Hayath Nagar
O.S.No. 148 of 2025
Between:
Chintakunta Prasanthi and another ... Plaintiffs
and
MD. Jameel Pasha and 2 others ...Defendants
NOTICE
To,
D-3) All concerned,
WHEREAS the above named plaintiffs filed the above suit against you and 2 others for declaration to declare the plaintiffs are the absolute owners and possessors of the suit schedule property;
SCHEDULE PROPERTY;
All that piece and parcel of land bearing plot No.39 , admeasuring 200 Sq.yards or 167.23 Sq.mtrs, in Sy.No.61/A,AA, situated at Turkyamjal village and Grampanchayat, Hayath nagar Mandal, Ranga Reddy District, presently Abdhullapurmet Mandal, Ranga Reddy District, bounded by: North: Plot No. 4 0 South: Plot No.38 East: 30 ' wide Road West: Plot No.2 2
PLEASE take notice that the suit stands posted to 26.3.2025 for your appearance. If having any objections from anybody, you are required to appear before the Hon' ble Court on 26.03.2025 at 10-30 AM in person or through an Advocate; failing which, the matter will be heard and decided in your absence.
// BY ORDER OF THE COURT //
Sd/-. M. RAM MURTHY, Advocate.
Office at plot No.3 &1 3 , Srilaxmi nagar colony, Mansoorabad, Hyderabad-68. Mobile Nos. 80195 62633, 77026 42343

# వైస్ ఛాన్సలర్ , ప్రొ. సూర్యా ధనంజయ్ 'ఉమెన్ ఆఫ్ ది - 2025 పురస్కారంకు ఎంపిక

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రముఖ సాహిత్యవేత్త, ప్రొఫెసర్ ,వీరనారి చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. సూర్యా ధనంజయ్ ఈ ఏడాది రాష్ట్రం నుంచి ఒక్కరికే ఇచ్చే అవార్డు ఉమెన్ ఆఫ్ ది ఇయర్ - 2025, ఉత్తమ మహిళా పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలంగాణ మేధావుల ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజ్ నారాయణ ముదిరాజ్ నేడు పత్రికా ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భంగా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అడ్జస్ట్రేషన్ ట్రిబ్యునల్ కోర్టు ఛైర్మన్ జస్టిస్ వామన్ రావు దేశ్పాండే, అమెరికా దేశ చికాగో స్టేట్ ,అమీర్ గ్లోబల్ పీస్ ఫౌండేషన్ చైర్మన్ ఫరూక్ అలీ ఖాన్,హైకోర్టు ప్రముఖ న్యాయవాది , ఇట్టా ఉదయశ్రీ తదితరులు పాల్గొని ఈనెల 7వ తేదీన యూనివర్సిటీలో ఈ అవార్డును ప్రదానం చేస్తారని తెలిపారు . ప్రొ. సూర్యాధనంజయ్ ప్రముఖ విద్యావేత్త, ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖ అధిపతిగా, ఉమెన్ స్టడీస్ డైరెక్టర్ గా మరెన్నో పదవులను అలంకరించడమే కాకుండా బాధ్యతగా నిర్వర్తించారు.ప్రస్తుతం వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం హైదరాబాద్ వైస్ ఛాన్సలర్



గా పనిచేస్తున్నారు.విద్యా ,సాహిత్య రంగాలలో ఆమె సాధించిన నైపుణ్యం ఎందరికో స్ఫూర్తిదాయకం .ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖలో ప్రొఫెసర్ గా నియమితులైన మొదటి గిరిజన మహిళ. అంతేకాదు వీరనారి చాకలి అయిలమ్మ మహిళ విశ్వవిద్యాలయానికి తొలి వైస్ ఛాన్సలర్ గా చరిత్ర సృష్టించారు. ఆమె ఉన్నత విద్యా బోధన ,తెలుగు సాహిత్యంలో పరిశోధనలో దాదాపు 26 సంవత్సరాల అనుభవం ఉంది .ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు శాఖలో ఎంఏ, ఎం. ఫిల్ , పిహెచ్డి పట్టా పొందారు. 1999లో ఓయూలో తెలుగు శాఖలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా నియమితులయ్యారు.బోధనలతో పాటు ఆమె యూసిజి నిధులతో పరిశోధన ప్రాజెక్టులు చేశారు.జాతీయ,అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొన్నారు .నూరు కంటే ఎక్కువ వ్యాసాలను ప్రచురించారు. అనేక జాతీయ, అంతర్జాతీయ సదస్సులు , శిబిరాలను నిర్వహించారు. ఆమె సొంతంగా తొమ్మిది పుస్తకాలు రాశారు.పదకొండు పుస్తకాలను సంపాదకత్వం వహించారు.ఆమె పరిశోధకులకు మార్గ నిర్దేశం చేస్తున్నారు.ఆమె పర్యవేక్షణలో 22 మంది పీహెచ్డీ డిగ్రీలు పొందారు.మూడు పోస్ట్ డాక్టోరల్ ప్రాజెక్టులు పూర్తయ్యాయి, దాదాపు 25 అవార్డులు అందుకున్నారు. ఆమె అమెరికన్ ఫోక్లోర్ సొసైటీ లో సభ్యులుగా ప్రశంసలు అందుకున్నారు.వారికీ ఈ పురస్కారం ఆమెకు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందనీ రాజ్ నారాయణ ముదిరాజ్ తెలిపారు

# సఫిల్ గూడ చెరువు సుందరీకరణ

## పనులు పరిశీలించిన కార్పొరేటర్, అధికారులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సఫిల్ గూడ (మినీ ట్యాంక్ బండ్) చెరువు లో మంగళవారం గుర్రపు డెక్క ఏరివేత, పిచ్చి మొక్కలు, చెట్లు తొలగింపు తదితర సుందరీకరణ పనులు ప్రారంభమైనాయి. సుమారు 10 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ పనులను మల్కాజిగిరి డివిజన్ కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఈ చెరువు చుట్టూ పూర్తి స్థాయిలో వాకింగ్ ట్రాక్ నిర్మించడం ద్వారా వాకర్స్ కు అను వుగా ఉంటుందని, పరిశుభ్రంగా కూడా ఉంచుకోగలమన్నారు. గుర్రపు డెక్క తొల గింపు ద్వారా దుర్వాసన, దోమల సమస్యలు తగ్గుతాయన్నారు. చెరువు లోకి డ్రైనేజీ నీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని సూచిం చారు. మురుగు నీటిని ఈ చెరువులోకి వదులుతున్న వారికి సరైన అవగాహన కల్పించాలన్నారు. సేవరేజ్ డైవర్షన్ పనులు చేపట్టాలని, చెరువు స్థలాలు ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈ మహేష్, ఏఈ నవీన్, రమేష్, జైశ్రీరామ్ కిరణ్, గోపాల్ సింగ్, అద్వైట్ కుమార్, వెంకటేష్, రామ్, లక్ష్మణ్, స్వామి, క్రాంతి, సంతోష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# టాప్ డిఫాల్టర్లపై డిస్ట్రెస్ వారెంట్లు జారీ

## పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృష్టి సారించాలి : డిప్యూటీ కమిషనర్ పి. మోహన్ రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : డిప్యూటీ కమీషనర్ పి. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ విభాగం (టాక్స్ సెక్షన్) తొ డిప్యూటీ కమీషనర్ ఛాంబర్ లో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. డిప్యూటీ కమీషనర్ మాట్లాడుతూ... ఆస్థి పన్ను లక్ష్య సాధనకు, రాబోయే ఆర్థిక సంవత్సరాంతాన్ని దృూఎష్టిలో ఉంచుకుని, పన్ను ఎగవేతదారులపై ప్రత్యేక దృూఎష్టి సారించాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. టాప్ డిఫాల్టర్లపై డిస్ట్రెస్ వారెంట్లు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశాలిచ్చారు. నోటీసుల తర్వాత కూడా పన్ను చెల్లించకపోతే, డిస్ట్రెస్ నోటీసులు జారీ చేసి, ఆ తర్వాత ఆస్తులను స్వాధీనం చేసుకోవాల్సి వస్తుందని డీసీ తెలిపారు. నివాస భవనాల పేరుతో అనుమతి తీసుకుని కమర్షియల్ పొంది, వాణిజ్య కార్యకలాపాలకు ఉపయోగిస్తున్న భవనాల యజమానులపై ప్రత్యేక దృూ ఎష్టి సారించాలని, పన్ను తప్పించుకునేందుకు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడుతున్న వారిని నివాస మరియు నివాసేతార పన్ను విధించేల చర్యలు తీసుకుంటామని తెలిపారు. బకాయిలున్న యజమానులు (ఏరియర్స్ ఇంట్రెస్ట్) వన్ టైమ్ సెటిల్మెంట్ 90% మాఫీ ఉండకపోవచ్చని, కావున బకాయిదారులు తమ యొక్క ఆస్థి పన్ను నిర్ణీత గడువులో చెల్లించి మహా నగర్ అభివృూఎద్ధికి తోడ్పడాల్సిందిగా డీసీ కోరారు. ప్రజలు తమ యొక్క ఆస్థి పన్ను ఆన్లైన్ ద్వారా, మీసేవ కేంద్రాలలో, బిల్ కలెక్టర్ వద్ద చెల్లించుకోవచ్చని తెలిపారు. ఈ సమావేశంలో మహేందర్ రెడ్డి , ఏఎంసి, కృూఎష్ణ, ఏఎంసి, టాక్స్ ఇన్స్పెక్టర్ లు బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తానని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, సంఘం సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని ప్రజలు విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని ప్రజలందరికీ ప్రతిరోజు అందుబాటులో ఉంటానని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానందల దృూఎష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృూఎషి చేస్తామన్నారు.



# వెంటనే పరీక్ష సమయాన్ని మార్చాలి : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్



కొంపల్లి మేజర్ న్యూస్ : రంజాన్ మాసం పేరు చెప్పి మిట్ట మధ్యాహ్నం మండే ఎండలో 10వ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్ష మార్పుల నిర్ణయాన్ని తీసుకున్న ఎస్.సీ.ఈ.ఆర్.టీ వెంటనే పరీక్ష సమయాన్ని మార్చాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. మంగళవారం అఖిల భారతీయ విద్యార్థి పరిషద్ మేడ్చల్ జిల్లా అధ్వర్యంలో పత్రిక విలేకర్ల సమవేశం నిర్వహించడం జరగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వినర్ రేగోడ్ నాగేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ స్కూల్ విద్యార్థుల ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్నదన్నారు. ఈ నెల 6వ తేదీ నుండి 15వ తేదీ వరకు జరిగే 10వ తరగతి ప్రీఫైనల్స్ మిట్ట మధ్యాహ్నం 12:15 గంటల నుండి 3:15 గంటల వరకు పరీక్ష నిర్వహించడం సరైనది కాదని అన్నారు. రంజాన్ మాసానికి విద్యార్థుల పరీక్షకు ఎటువంటి సంబంధం లేదు. పరీక్ష భోజన సమయాని మార్చి మరి విద్యార్థులకు పరీక్ష నిర్వహించాలని ఎవరు చెప్పారో.. ఇప్పటికైనా నిద్రపోతున్న విద్యాశాఖ అధికారులు విద్యాశాఖ మంత్రి రేవంత్ రెడ్డి నిద్ర మేల్కొని వైద్యులు, నిపుణులు చెప్పిన మాటలు విని గుర్తుతెచ్చుకొని వెంటనే పరీక్ష సమయాన్ని మార్చాలని కోరారు. లేనియెడలో విద్యార్థుల సంక్షేమం కోసం ఉద్యమాన్ని శ్రీకారం చుడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

# గచ్చిబౌలిలో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి





గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు కృూఎషి చేస్తున్నానని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టిఎన్జీఓస్ కాలనీలో రూ. 45 లక్షల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా ఏర్పాటు సెంట్రల్ లైటింగ్ ను ఎమ్మెల్యే గాంధీ ముఖ్య అతిథిగా హాజరై కార్పొరేటర్ గంగాధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కాలనీలో వీధి దీపాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. అదేవిధంగా గచ్చిబౌలి డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు కృూఎషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గచ్చిబౌలి డివిజన్లో రహదారి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ ప్రాజెక్టు వేగంగా,నాణ్యతతో పూర్తిచేసిన అధికారులకు ప్రత్యేక కృూఎతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఈఈ మల్లికార్జున్, డీఈ కవిత , సూపర్వైజర్ మహేష్ రెడ్డి, రాజు, పవన్ డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



కొరుప్రోలు కవిత్వం ఆవిష్కరణ : కవి కోరుప్రోలు హరనాథ్ సమగ్ర కవిత్వం ఆవిష్కరణ సభ రవీంద్ర భారతిలో జరిగింది. ఎమ్మెల్సీ సురభి వాణి దేవి ;నాళ్ళేశ్వరం శంకరం; డా. కాంచనపల్లి ;డా. నమోజు బాలాచారి ;గుడిపాటి; డా. కే.అనితా రెడ్డి;కేవీ క్రి ష్ణ కుమార్ ;పులిపాక సత్య మూర్తి అతిథులుగా హాజరయ్యారు. మినీ కవిత్వం తో సామాజిక అంశాల్ని కవి తెలిపిన తీరును సురభి వాణి దేవి అభినందించారు: **ముషీరాబాద్/ రవీంద్రభారతి మేజర్ న్యూస్**

# ఆరోగ్య శిబిరం



ముషీరాబాద్,మేజర్న్యూస్ః కవాడిగూడలో జరిగిన ఆరోగ్యశిబిరం మెడికల్ క్యాంపును హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ప్రారంభించారు. వైష్ణవ్ బండారు ఫౌండేషన్ ఈ ఆరోగ్యశిబిరాన్ని నిర్వహించింది. రోటరీకాలనీ కమ్యూనిటీ హాల్ కవాడిగూడలో ఈ కార్యక్రమం జరిగింది. బండారు వైష్ణవ్ 28వ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ నిర్వహించింది. బండారు విజయలక్ష్మితో పాటు స్థానిక కార్పొరేటర్ రచన, బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బస్తీవాసులు ఆరోగ్యశిబిరంలో పాల్గొని తమ ఆరోగ్యసమస్యలకు వైద్యపరీక్షలను చేయించుకున్నారు. మందులను తీసుకున్నారు.

# ఆరెకటికల ఐక్యతతోనే అభివృద్ధి సాధ్యం

## తెలంగాణ ఆరెకటిక సంఘం నేతల విజ్ఞప్తి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఆరెకటికల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలవాలని తెలంగాణ ఆరెకటిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ చేకోలేఖర్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. జాతి ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ భాగ్ ప్రెస్ క్లబ్లో ఆరెకటక సంఘం నేతలు డాక్టర్ ఎస్ విజయభాస్కర్, ఇతరులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 40 ఏళ్లుగా తమ జాతి అభివృద్ధికి దూరంగా ఉన్నదని తెలిపారు. విద్యా ,ఉద్యోగ, రాజకీయాల్లో తమకు సరైన ప్రాధాన్యత లేదని అన్నారు. జియాగూడ, కాచిగూడ, బోయిగూడ, చెంగిచెర్ల స్లాటర్ హౌస్ ను అభివృద్ధి చేయాలని కోరారు. ఆరెకటిక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రెండు వందల కోట్ల బడ్జెట్ ను కేటాయించాలని కోరారు. ఫెడరేషన్ ఏర్పాటు చేసి ఆరెకటికులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, విభజిత తెలంగాణలో సైతం చట్టసభలలో తమకు ప్రాతినిధ్యం లేదని ఆవేదన చెందారు. ఒక ఎమ్మెల్సీ టికెట్ తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ వారికి టికెట్లు ఇవ్వాలని కోరారు. కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లలో అవకాశం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం కోకాపేటలో కేటాయించిన ఎకరం స్థలంలో తమ ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. మండీలను ఆరెకటికలు కేటాయించాలని అన్నారు. ఆరెకటిక జాతి సమస్యలపై ఈ నెల 10న నగరంలో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆరెకటికేలందరు పార్టీలకు అతీతంగా తరలి వచ్చి తమ సూచనలు, సలహాలు ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆరెకటిక ట్రస్టు నర్సింగరావు, ఎన్ రవికుమార్, జె సునీత, యశ్వంతరావు, జితేందర్, కృష్ణ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేటర్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా ఆకుల పద్మ నియామకం

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ జన సమితి కార్మిక విభాగం గ్రేట్ హైదరాబాద్ సానిటరీ శాఖ ఇన్చార్జిగా మేడ్చల్ మల్కాజ్గిరి లోని కూకట్ పల్లి కి చెందిన ఆకుల పద్మ నియమితులయ్యారు. ఈ మేరకు అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు కోదండరాం సార్, రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్ చేతుల మీదుగా ఆకుల పద్మ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో గ్రేటర్ పరిధిలోని కార్మిక విభాగం సానిటరీ శాఖ ఇన్చార్జిగా నియమించిన తెలంగాణ జన సమితి వ్యవస్థాప కులు కోదండరాం సార్ కు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రేటర్ పరిధిలోని కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ పరిష్కారం కోసం పాటుపడతానన్నారు. అనంతరం



కోదండరాం సార్ తో పాటుగా ఆకుల శ్రీనివాస్, పల్లె వినయ్ కుమార్ లను పద్మ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.......

## హోమ్ ఫుడ్స్ ప్రారంభోత్సవం.. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ మేకల సుజాత సారంగపాణి




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బీజేపీ సీనియర్ నాయకుడు వనమాల శ్రీనివాస్ ఏర్పాటు చేసిన సీతాఫలమండిలో శ్రీ వైష్ణవి హోమ్ ఫుడ్స్ షాపును మాజీ కార్పొరేటర్ బీజేపీ నాయకురాలు మేకల సుజాత సారంగపాణి ప్రారంభోత్సవం చేశారు. దానితో పాటు వేసవి కాలం దృశ్య బట్టర్ మిల్క్ స్టాల్ ను కూడా ఈ రోజు ప్రారంభించడం జరిగింది. నరేంద్రమోడీ స్వయం ఉపాధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మేకల సుజాత సారంగపాణి గారు కోరారు. అందరికీ అందుబాటులో ఉన్న ధరలతో మంచి రుచికరమైన వంటలతో పిండి పదార్థాలతో మంచి వాతావరణంలో ఏర్పాటు చేసిన శ్రీనివాసును మేకల సుజాత అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, ఆకుల నాగభూషణం, అంబాల రాజేశ్వర రావు, హనుమంతు ముదిరాజ్, అనిత, అనూష, సరోజ, డాక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలను విజయవంతం చేద్దాం : కార్పొరేటర్ సీఎన్.రెడ్డి

రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 8న పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించ తలపెట్టిన భారీ బహిరంగ సభకు డివిజన్‌కు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వేడుకలను విజయవంతం చేయాలని రహ్మత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు సీఎన్.రెడ్డి మహిళలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు మున్సిపల్ శాఖ అధికారులతో కలిసి మహిళా సంఘాల నేతలు, సభ్యులతో తన కార్యాలయంలో మంగళవారం సీఎన్.రెడ్డి సమావేశం అయ్యి 8న జరుగు సభకు వెళ్ళడానికి కావాల్సిన ఏర్పాట్లు, సౌకర్యాలపై వారితో చర్చించారు. ఈ సందర్భంగా సీఎన్.రెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనంతంగా మహిళా మణుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కార్యచరణ రూపొందించుకుంది ఈ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చూడాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రణాళికలు సైతం సిద్ధం చేయిస్తున్నారని



స్త్రీమూర్తులకు సీఎన్.రెడ్డి భరోసా ఇచ్చారు. అనంతరం మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా సీఎన్.రెడ్డి కేక్ కట్ చేసి అక్కడ ఉన్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ శాఖ సర్కిల్ 19 డీపీఓ వెంకట కిషన్ రావు, సీఓ వెంకటయ్య, పెద్ద సంఖ్యలో మహిళా సంఘాల నేతలు, పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.

## నెహ్రునగర్‌లో కార్పొరేటర్ సునీత యాదవ్ పర్యటన



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ పరిధిలోని నెహ్రునగర్ లో మంగళవారం కార్పొరేటర్ గున్నాల సునీత చంద్రశేఖర్ యాదవ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా చేపట్టిన ఆర్ సీసీ పైప్ లైన్ పనులను ఆమె పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాలనీలో చేపడుతున్న వివిధ అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలన్నారు. కాలనీ వాసులు కూడా మీ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పను లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆమె సూచించారు. స్థానిక ప్రజల ఇబ్బందు లను గమనించి ఈ కాలనీలో అభివృద్ధి పనులను వేగవంతం చేశానని తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకుని వస్తే తప్పకుండా పరిష్కరిస్తానని ఈ సందర్భంగా కార్పొరేటర్, స్థానికులకు హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసి డెంట్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి మల్కా కొమరయ్య ఘనవిజయం సందర్భంగా సీతాఫలమండి చౌరస్తాలో బీజేపీ విజయోత్సవ వేడుకలు







సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన బీజేపీ అభ్యర్థి మల్కా కొమురయ్య సాధించిన విజయానికి సికింద్రాబాద్ నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సీతాఫలమండి చౌరస్తాలో విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంచి బాణాసంచా పేల్చి అతిథులుగా జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కన్వీనర్ కె. నాగేశ్వర్ రెడ్డి, రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, వేణు యాదవ్, పోచయ్య యాదవ్, అనిత అనుష, సరోజ, ఉపేందర్, ఆదర్శ్, సౌందర్య, సాయి, మాజీ అధ్యక్షులు అంబాల రాజేశ్వరరావు, రాము వర్మ, హనుమంతు ముదిరాజ్, బీజేవైఎం మహిళా నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ గెలుపు రానున్న రోజులలో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని అందుకు ప్రజలు ముందుగానే ఎమ్మెల్సీ ఎలక్షన్లో విజయ డంకా మోగించారని ముఖ్య అతిథులు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్‌లో సత్తా చాటుదామని భరత్ గౌడ్, మేకల సారంగపాణి తెలిపారు.

## అదిలీ ..బదలీ చేసుకున్న పోలీసు స్టేషన్లు

### బోరబండ పీఎస్ ఇన్స్పెక్టర్‌గా యం.సురేందర్, డీఐగా సైదులు బాధ్యతల స్వీకరణ





ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. బోరబండ పీఎస్ ఎస్‌హెచ్ఓగా వీరశేఖర్, డీఐగా భూపాల్ గౌడ్ విధులు నిర్వహిస్తున్న క్రమంలో వీరశేఖర్‌ను చార్మినార్ ట్రాఫిక్ విభాగం ఎస్‌హెచ్ఓగా అక్కడ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్‌గా ఉన్న సురేందర్‌ను బోరబండ ఎస్‌హెచ్ఓగా అలాగే బోరబండ ఠాణా డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ భూపాల్ గౌడ్‌ను చాదర్‌ఘాట్ పీఎస్ డీఐగా అక్కడ డీఐ గా విధులు నిర్వహిస్తున్న సైదులును బోరబండ పీఎస్ డీఐగా బదిలీ చేస్తు నగర కమీషనర్ సీవీ.ఆనంద్ ఉత్తర్వులు జారీ చేసిన మేరకు సీఐ మల్కాపురం సురేందర్ సోమవారం వీరశేఖర్ నుండి తన బాధ్యతలను స్వీకరించారు. గరికపాటి సైదులు మంగళవారం డీఐగా తన చార్జ్ తీసుకున్నారు.

## పనుల మంజూరుపై హర్షం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః ఎల్బీనగర్ నియోజకవర్గం మనసురాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులు మంజూరు చేసినందుకుగాను బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కాలనీ మాకు అధ్యక్షులు కేకేఎల్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన ఓ ప్రకటనలు మాట్లాడుతూ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గతేడాది మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని వీరన్నగుట్ట షిర్డీసాయినగర్ కాలనీలో జీహెచ్ ఎంసీ అధికారులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. సీసీ రోడ్డు, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని, ఆయా పనులకు సంబంధించి త్వరలోనే శంకుస్థాపన చేయనున్నారు. కాలనీకి అభివృద్ధి పనులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కి కేకేఎల్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ప్రారంభించనున్న అభివృద్ధి పనుల కార్యక్రమానికి ప్రజలు హాజరై విజయవంతం చేయాలని కోరారు...

# గన్ ఫౌండ్రీలో ప్రజాభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

### పాల్గొన్న ఎమ్మెల్యే రాజాసింగ్, కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ భీశ్వ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : గన్ ఫౌండ్రి డివిజన్లో పలు అభివృద్ధి పనులకు స్థానిక ఎమ్మెల్యే టి రాజా సింగ్ , కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓంప్రకాష్ భీశ్వ లు మంగళవారం శంకుస్థాపన లు చేశారు. ఇసామియా బజార్ రూ. 8.50 లక్షలతో 3 సిసి రోడ్లు,కోటి ఆంధ్ర బ్యాంకు వద్ద రూ. 12 లక్షలతో వాటర్ పైప్ లైన్ పనులు,గన్ ఫౌండ్రి బస్తీలో రూ. 7.8 లక్షలతో సిసి రోడ్డు పనులు, భారతీయ విద్యా భవన్ జర్మన్ బేకరీ వద్ద రూ. 11 లక్షలతో డ్రైనేజ్ లైన్ పనులు, నేతాజీ నగర్ కాలనీలో ఐదు లక్షలతో డ్రైనేజ్ పైప్ లైన్ పనులు,బిర్లా మందిర్ లో రూ. 10 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులు,చౌదరి బాగ్ లో రూ. 4.60 లక్షలతో కమ్యూనిటీ హాల్ రెనోవేషన్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్, రాకేష్, వివేక్, జ్ఞానేశ్వర్, నిర్మ ల్, సంజయ్ గనాటే,నితిన్, దీ పక్, విజయ్ సింగ్, రాజేష్, రంజిత్, సురేష్, రంజిత్ ప్రకాష్, దేవరాజె,అజయ్ తుల్సన్, శైలేందర్, శ్యామ్ నాయుడు,ఫసి, మల్లేష్, సాయి గౌడ్, సుజిత్, కిషోర్, సాయి, హరి, నితిన్,వెంకట్, కార్తీక్, కావ్య, శోభ, రాజ లక్ష్మి, రేఖ, కేశవి, శిరీష కార్యకర్తలు,బస్తి పెద్దలు మరియు బస్తి వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన నాంపల్లి మండల స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అశ్విన్‌కుమార్

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః నాంపల్లి మండలంలో స్పెషల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అశ్విన్‌కుమార్ సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందారు. ఈ మేరకు ఆయన గత కొన్ని రోజుల క్రితం జిల్లా కలెక్టరేట్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా పదవి బాధ్యతలు స్వీకరించగా, జిల్లా కలెక్టరేట్ ఉన్నతాధికారులు ఆయనను నాంపల్లి మండలంలోనే డిప్యూటేషన్‌మీద సీనియర్ అసిస్టెంట్‌గా విధులు



నిర్వహించేందుకు తగిన అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొందిన అశ్విన్‌కుమార్ "మేజర్‌న్యూస్"తో మాట్లాడుతూ తనను సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి కల్పించినందుకు సి.సి.ఎల్.ఏ. ఉన్నతాధికారులకు,ట్రేసా నేతలకు,హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గారికి, జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అశ్విన్‌కుమార్ తెలిపారు.

# కెన్‌స్టార్ నుండి బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్ ఆవిష్కరణ

### స్మార్టర్ సమ్మర్స్ కోసం వినూత్న ప్రచారానికి బ్రాండ్ అంబాసిడర్‌గా రమ్య కృష్ణ

### భారతదేశంలో బ్రాండెడ్ ఎయిర్ కూలర్ల అగ్రగామి మరో రికార్డు స్థాయి వేసవికి సిద్ధంగా ఉంది




హైదరాబాద్, 04 మార్చి 2025: భారత ఎయిర్ కూలర్ మార్కెట్‌లో అగ్రగామిగా ఉన్న కెన్‌స్టార్, తన విప్లవాత్మక కూలింగ్ ఉత్పాదన కెన్‌స్టార్ బీఎల్డీసీ మ్యాక్స్ కూలర్‌ను ఆవిష్కరించింది. కొత్తగా ప్రారంభించబడిన ఎయిర్ కూలర్‌ల శ్రేణిలో మిళితం చేయబడిన ఈ అత్యాధునిక ఆవిష్కరణ, భారతీయ గృహాలకు అత్యుత్తమ సామర్థ్యం, ఎక్కువ జీవితకాలం, మెరుగైన విశ్వసనీయతను అందిస్తుంది. ఈ ఆవిష్కరణలో భాగంగా, కెన్‌స్టార్ తమిళం, తెలుగు, కన్నడ సినిమాల్లో తన ఐకానిక్ పాత్రలకు పేరుగాం చిన ప్రముఖ నటి రమ్య కృష్ణన్ తో ఒక ప్రభావవంతమైన ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ఆమెతో పాటుగా టెక్కీ బాయ్ అనే యానిమేటెడ్ ప్రేరేపిత పాత్ర భవిష్యత్ విధానం, వ్యర్థాలను ద్వేషించడం, సామర్థ్యాన్ని సూచించ డం చేస్తుంది. ఈ ప్రచారం పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడుకున్న సాంకేతికతతో తెలి వైన, చల్లని వేసవికాలాలకు బ్రాండ్ నిబద్ధతను చాటిచెబుతుంది. అదే సమయంలో దక్షిణ భారత ప్రేక్షకులతో బ్రాండ్ లోతైన సంబంధాన్ని కూడా బలోపేతం చేస్తుంది.

BLDC (బ్రష్‌లెస్ డైరెక్ట్ కరెంట్) టెక్నాలజీని ప్రవేశపెట్టడంతో లిబీఎల్డీసీ మ్యాక్స్ 60% వరకు విద్యుత్ ఆదానులి అందిస్తుంది. ఇది భారతీయ వినియోగదారులకు పర్యావరణ అనుకూలమైన, తక్కువ ఖర్చుతో కూడు కున్న ఎంపికగా మారుతుంది. ఇవి సమర్థవంతమైన తేమ నియంత్రణను కూడా అందిస్తాయి, అన్ని సీజన్ల లో సరైన సౌకర్యాన్ని నిర్ధారిస్తాయి. అల్ట్రా-క్వైట్ ఆపరేషన్‌ను కలిగి ఉంటాయి. ఈ విశిష్టతలన్నీ వీటిని ఇళ్ళు, కార్యాలయాలకు అనువైనవిగా చేస్తాయి. అత్యుత్తమ 5 సంవ త్సరాల మో టార్ వారంటీ, 3 సంవత్సరాల పంప్ వారంటీతో ఈ కూల ర్లు తీవ్రమైన వేసవి పరిస్థితుల్లో కూడా పొడిగించిన మన్నిక, సుస్థిరమైన పని తీరు క ు ఎ ీ వీ ు ఇ న ా ం ు ు . ఈ సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునీల్ జైన్ మాట్లాడుతూ, "నేటి విని యోగ దారుల వేగంగా అభివృద్ధి చెందు తున్న ఆకాంక్షలను నెరవేర్చడమే కెన్‌స్టార్ లక్ష్యం" అని అన్నారు. "నేటి వినియోగదారులు అధిక పని తీరును మాత్రమే కాకుండా అధునాతన సౌందర్యం, సాంకేతికతను కూడా కోరుకుంటున్నారు. కెన్‌స్టార్ బ్యాడ్జ ఉన్నతమైన నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్, దీర్ఘకాలిక మన్నికను సూచిస్తుంది. మా కొత్త బీఎల్డీసీ మ్యాక్స్ శక్తివంతమైన ఎయిర్ కూలర్లు పరిశ్రమకు, మా కస్టమర్లకు ఒక పెద్ద ముందడుగు" అని అన్నారు."మా బ్రాండ్ ప్రచారకర్త రమ్య కృష్ణన్‌తో కలిసి, టెక్కీ బాయ్ ఈ శ్రేణి కూలర్‌లను వినియోగదారులకు మరింత ఆకర్షణీయంగా మారుస్తుంది. ఇది మా బ్రాండ్ వినూత్న విధానాన్ని బలోపేతం చేస్తుంది. తన ముందు చూపుతో ఆలోచించే మనస్తత్వంతో, టెక్కీ బాయ్ అధునాతన శీతలీకరణ సాంకేతికతను అనుసంధానించ గలుగుతాడు. కెన్‌స్టార్ తాజా ఉత్పాదన విద్యుత్ బిల్లులను అదుపులో ఉంచుతూ వారిని ఎలా చల్లగా ఉంచుతుందో వినియోగదారులకు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది" అని కెన్‌స్టార్ మార్కెటింగ్ హెడ్ నేహా ఖుల్లార్ అన్నారు.బీఎల్డీసీ మ్యాక్స్ ప్రధాన కేంద్రంగా, కెన్‌స్టార్ టాల్ బాయ్, టాల్‌డి, ఆర్క్ 3%ణ% మరియు మరిన్నింటితో సహా సమగ్ర శ్రేణి ఎయిర్ కూలర్‌లను అందిస్తుంది. ఇవి చల్లదనాన్ని పునర్నిర్వచించడానికి, శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, సౌకర్యాన్ని పెంచడానికి సహాయపడుతాయి. ఈ వేసవిలో, కెన్‌స్టార్ మహా డెసర్ట్, డెసర్ట్, పర్సనల్, టవర్, విండో కూలర్‌లను కవర్ చేసే 50ం %ాఖఖ%ల కూలర్‌లను అందిస్తోంది, ప్రతి ఇల్లు మరియు వ్యాపార సంస్థకు సరైన కూలింగ్ ఉత్పాదన అందుబాటులో ఉండేలా చేస్తోంది. కెన్‌స్టార్ తన కొత్త శ్రేణి ఎయిర్ కండిషనర్‌లను ప్రారంభించడం ద్వారా గృహోపకరణాల మార్కెట్లో తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంటోంది. రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, వాటర్ హీటర్లు, రూమ్ హీటర్లు, జీవనశైలి ఉపకరణాలతో సహా విభిన్న పోర్ట్‌ఫోలియోలో అధిక-పనితీరు, స్టైలిష్, మన్నికైన ఉత్పత్తులను అందించడంలో బ్రాండ్ నిబద్ధతను ఈ వ్యూహాత్మక చర్య నొక్కి చెబుతుంది.

## కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన సురేందర్‌సింగ్‌ను సత్కరించిన మహ్మద్ పాష

అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా సురేందర్‌సింగ్ ఏన్నికైన సందర్భంగా మర్యాద పూర్వకంగా కాచి సంఘం భవన్‌లో ఏర్పాటు చేసిన అభినందన సభ కార్యక్రమంలో కార్వాన్ టోలిమజీద్ వెల్ఫేర్ కమిటీ ప్రతినిధి మహ్మద్ పాష పాల్గొని,కార్వాన్ కాచి సంఘం అధ్యక్షులుగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన సురేందర్‌సింగ్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. సురేందర్ సింగ్ తనకు మంచి మిత్రుడుఅని,ఆయన నాటినుంచి నేటివరకుకూడ టి.డి.పి. పార్టీలోనే ఉంటూ పార్టీకి ఏనలేని సేవలు అందించారన్నారు. ఏవిధంగా అయితే టి.డి.పి. పార్టీకి అందిస్తున్న సేవలను, కాచి సంఘం కులాభివృద్ధికికూడ అదేవిధంగా పాటుపడి,కాచి కులస్థుల ఆదరణను చూరగొని, మరిన్ని ఉన్నత పదవులను ఆధీష్టించాలని ఆయన ఆకాంక్షించారు.




## ఎమ్మెల్సీ ఎన్నికల విజయంపై బిజెపి శ్రేణుల సంబరాలు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికలలో బీజేపీ విజయం సాధించడం హర్షించదగ్గ విషయమని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు లంకల దీపక్ రెడ్డి అన్నారు. మంగళవారం బర్కత్ పుర చమాన్ వద్ద ఎమ్మెల్సీ ఎన్నికలలో విజయం సాధించినందుకు బీజేపీ శ్రేణులు మిఠాయిలు పంచుకోని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా దీపక్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా మాజీ అధ్యక్షులు గౌతమ్ రావు, కార్పొరేటర్ ఉమా రమేష్ యాదవ్ నేతలు వినోద్ యాదవ్ , రమేష్ యాదవ్, శ్యామ్ రాజ్ , నాగ భూషణ్ చారి, చిట్టి శ్రీధర్, యశ్వంత్, నంద కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు స్పైనల్ హెల్త్ పట్ల అవగాహన ఉండాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : హర్ హెల్తీ స్పైన్ ద్వారా మహిళల్లో వెన్నెముక సమస్యల పట్ల అవగాహన కల్పిస్తూ భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవడమే తమ ఉద్దేశమని సీఎస్ఎస్ హెచ్, ఎన్ సూర్ హెల్తీ స్పైన్ సీఈఓ, సహ వ్యవస్థాపకుడు నరేష్ కుమార్ పగిడిమర్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్స్యూర్ హెల్తీ స్పైన్‌కు చెందిన సెంటర్ ఫర్ స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్) 'హర్ హెల్తీ స్పైన్' పేరిట కొత్త కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. విరామం లేని పనితో మహిళలు తీవ్రమైన వెన్నెముక సమస్యలతో సతమతం అవుతున్నారన్నారు. ఇందులో ముఖ్యంగా పోస్చురల్ డిసార్డర్స్, వివిధ రకాల సమస్యలు పడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వెన్నెముక సమస్యలపై దృష్టి సారించాల్సిన సమయం వచ్చిందన్నారు. స్పైన్ అండ్ స్పోర్ట్స్ హెల్త్(సీఎస్ఎస్‌హెచ్), దాదాపు మూడు వేలకు మందికి పైగా క్లయింట్లను పరిశీలించగా, అందులో 75 శాతం మంది మహిళలు స్పైన్ సంబంధిత సమస్యలతో బాధ పడుతున్నారన్నారు. ఇందులో భాగంగా ఈనెల 5న కోటక్ పుల్లెల గోపీచంద్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఒక ప్రత్యేక చర్చా కార్యక్రమం జరుగనున్నదని అన్నారు.

### ప్రజలను భిక్షగాళ్లు అన్న, మధ్య ప్రదేశ్ బీజేపీ మంత్రిని సస్పెండ్ చెయ్యాలి

#### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. డా.పబ్బతి శ్రీ కృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :మధ్య ప్రదేశ్ ప్రభుత్వలో ఉన్న బీజేపీ మంత్రి ప్రజలను బిక్ష గాళ్ళుగా తక్కువ చేసి,, అవమాణకరంగా మాట్లాడటం క్షమించ రాని నేరమని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు, డా. పబ్బతి శ్రీ కృష్ణ మండిపడ్డారు. మంత్రి గా ఆయనను ఇంకా కొనసాగించడం చాలా సిగ్గు చేట న్నారు.ప్రతీ ఐదెండ్ల కు ప్రజల కాళ్ళు మొక్కి అధికారంలోకి వొస్తున్న బీజేపీ లాంటి రాజకీయ పార్టీ నాయకులు నిజమైన బిక్షగాళ్ల న్నారు. ఎన్నికల సమయంలో, ప్రజలకు వందల కొలది హామీలు ఇచ్చిన బీజేపీ పార్టీ, గెలిచిన తరువాత హామీలు అమలు చేయండి అని నిలదీసినందుకు, ప్రశ్నించిన ప్రజలు బిక్షగాళ్ళు అవుతారా అని పబ్బతి ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇప్పటికే దేశాన్ని అమ్మేసిన మోడీ, బిజెపి ప్రజలను మరింత పేదరికం లోకి నెట్టిందని గుర్తు చేశారు. రాజకీయ నాయకులు ప్రజల ద్వారా గద్దెనెక్కి, వారి చేసిన మేలు మరిచిపోయి,తమ ఓట్లతో ప్రజాస్వామ్యన్ని బతికిస్తున్న ప్రజలను, బిక్ష గాళ్ళతో పోల్చి అవమానించిన సదరు బీజేపీ మంత్రిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేసి, పదవిని రద్దు చేయాలనీ పబ్బతి డిమాండ్ చేశారు.

# వ్యవసాయ అభివృద్ధికి ఆధునిక సాంకేతికత అనివార్యం

**● జన్యుపరంగా మార్పు చేసిన పంటలపై ఆసక్తి ● ఆహార భద్రత, అధిక దిగుబడి, ఆదాయం పెంపు జీఎం పంటలతోనే సాధ్యం ● నిపుణులు, రైతులు**




సోమాజిగూడ/మేజర్ న్యూస్: బయోటెక్నాలజీ ఆధారిత పంటలు ముఖ్యంగా జన్యుపరంగా మార్పు చేసిన (జెనిటికల్లి మోడిఫైడ్, జీఎం) పంటలపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రైతులు ముందుకు వచ్చారు. విధాన నిర్ణయాల్లో శాస్త్రీయ దృక్పథాన్ని అనుసరించాలని, ఆధునిక వ్యవసాయ సాంకేతికతను వినియోగించే హక్కును తమకు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో జాతీయ రైతు సాధికారత కార్యక్రమం ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ నిపుణుడు రామ్ కౌండిన్య మాట్లాడుతూ బయోటెక్నాలజీ ద్వారా వ్యవసాయ ఉత్పాదకతను పెంచడం, జీవనోపాధిని రక్షించడం, దేశ ఆహార భద్రతను పరిరక్షించడం ముఖ్యమన్నారు. ఈ అంశం కేవలం శాస్త్రానికి మాత్రమే పరిమితం కాకుండా, అందుబాటులో ఉన్న అత్యుత్తమ సాంకేతికతను ఉపయోగించే హక్కుతో కూడినదని స్పష్టం చేశారు. ప్రపంచ వ్యవసాయ రంగం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో అమెరికా, బ్రెజిల్, అర్జెంటీనాలో రైతులకు లభిస్తున్న అవకాశాలను భారత రైతులు ఎందుకు పొందకూడదని ప్రశ్నించారు. ఇరవై ఏళ్ల క్రితం బీటీ పత్తి ప్రవేశపెట్టినప్పుడు అది భారతదేశ పత్తి వ్యవసాయాన్ని పూర్తిగా మార్చేసిందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గిందన్నారు. దిగుబడి పెరిగిందన్నారు. భారతదేశ పత్తి రైతుల జీవితాలను బయోటెక్నాలజీ ఎలా మార్చగలదో ప్రత్యక్షంగా నిరూపించిందన్నారు. బయోటెక్నాలజీ డిమాండ్ ఇది కేవలం దిగుబడి పెంపునకు మాత్రమే కాదని, ఆహార భద్రతకు కూడా సంబంధించిందని చెప్పారు. భారత జనాభా వేగంగా పెరుగుతుందన్నారు. అదే సమయంలో వాతావరణ మార్పులు సంప్రదాయ సాగు విధానాలకు కొత్త సవాళ్లు విసురుతున్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో వీటిని తట్టుకోగలిగే, అధిక దిగుబడి ఇచ్చే పంటలు అత్యవసరం అన్నారు. జన్యుపరంగా మార్పు చేసిన పంటలపై చర్చ భిన్నాభిప్రాయాలతో నడుస్తుందన్నారు. కొందరు జీఎం పంటలు మానవ ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరం అని వాదిస్తున్నారన్నారు. కానీ శాస్త్రీయ పరిశోధనలు, ప్రపంచవ్యాప్తంగా అందుబాటులో ఉన్న డేటా వేరే విధంగా ఉందన్నారు. ఈ పంటలను స్వీకరించిన దేశాల్లో వచ్చిన మార్పులు.. దిగుబడి పెరుగుతుందన్నారు. రైతుల ఆదాయం మెరుగవుతుందన్నారు. పురుగు మందుల వినియోగం తగ్గిందన్నారు. ఇది పర్యావరణ అనుకూలంగా ఉంటుందన్నారు. పురుగు మందుల వల్ల కలిగే సమస్యలు తగ్గుతున్నాయని చెప్పారు. ఇది భారతదేశంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయం అన్నారు. ఎందుకంటే, పురుగు మందుల కారణంగా అనేక అనారోగ్య సమస్యలు వస్తున్నాయని చెప్పారు. ప్రపంచ వ్యవసాయ రంగం ముందుకు సాగుతున్నపుడు.. తాము మాత్రం వెనుకబడిపోవడం అన్యాయమని అంటున్నారన్నారు. ఆహార భద్రత, రైతుల భవిష్యత్తు పరిరక్షణ కోసం శాస్త్రీయ విధానంపై ఆధారపడి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా తెలంగాణలోని గుంటూరుపల్లి గ్రామానికి చెందిన పత్తి రైతు వెల్లంగం రెడ్డి మాట్లాడుతూ సాంకేతికత ఎప్పుడూ పురోగతికి దారి చూపుతుందన్నారు. టెలికాం రంగం 3జీ నుంచి 4జీ, 5జీ వెళ్లినట్లే, వ్యవసాయం రంగం కూడా అభివృద్ధి చెందాలన్నారు. అయినా, ఇతర పంటల విషయంలో పురోగతి నిరోధించబడుతున్నందుకు అసంతృప్తి వ్యక్తం చేశారు. బీటీ పత్తి మా జీవితాల్లో విప్లవాత్మక మార్పును తెచ్చిందన్నారు. ఆ ప్రయోజనాలను ఇతర పంటలకు కూడా కోరుకుంటున్నామన్నారు. కానీ, అభివృద్ధికి బదులుగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారం, రాజకీయ ఆలస్యాల చక్రంలో ఇరుక్కుపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం వికారాబాద్ జిల్లా రుద్రారం గ్రామానికి చెందిన రైతు ద్యావారి నారాయణ మాట్లాడుతూ పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, అధిక సాంద్రత కలిగిన బీటీ పత్తి సాగు చేస్తున్నామన్నారు. భారతీయ రైతులు అనిశ్చితమైన వాతావరణ మార్పులు, పురుగుల సమస్యలు, దిగుబడి మందగించడం వంటి సమస్యలతో పోరాడుతున్నారని చెప్పారు. ఇతర దేశాల్లోని రైతులు బయోటెక్నాలజీ ద్వారా పురోగమిస్తున్నారని తెలిపారు. వీరు పెంచుతున్న జీఎం పంటలు పురుగు నిరోధకత, వడదెబ్బకు తట్టుకునే లక్షణాలు, అధిక దిగుబడిని కలిగి ఉన్నాయన్నారు. వ్యవసాయ నిర్ణయాలను రైతులను అడగకుండానే తీసుకుంటున్నారన్నారు. పొలాల్లో అడుగు పెట్టని వాళ్లు మాకు ఏమి అవసరమో? నిర్ణయించడం అన్యాయం అన్నారు. రైతులు తమకు ఏమి అవసరమో నిర్ణయించుకోవాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అలయన్స్ ఫర్ అగ్రి ఇన్నోవేషన్ డైరెక్టర్ డాక్టర్ వెంకట్రామ్ వసంతవాడ మాట్లాడుతూ శాస్త్రీయ వ్యవసాయ విధానాలను అనుసరించాలని చెప్పారు. శాస్త్రపరంగా చూస్తే, బయోటెక్నాలజీ ఆధారిత పంటలు అనేక దేశాల లో సురక్షితంగా స్వీకరించబడ్డాయన్నారు. ఇవి దిగుబడిని పెంచడం, రైతుల ఆదాయాన్ని మెరుగుపరచడం, పర్యావరణ అనుకూలతను పెంచడం వంటి ప్రయోజనాలను అందిస్తున్నాయని చెప్పారు. భారతదేశం ఆహార భద్రతను, వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరిచేందుకు నిజమైన ప్రయత్నం చేయాలంటే, ఈ సాంకేతికతను విస్మరించలేమని తెలిపారు.

## ఎస్.కె.డినగర్ కాలనీలో పర్యటించిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి ఎస్.కె.డినగర్ కాలనీలో సోమవారం కాలనీ వాసుల కోరిక మేరకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి పర్యటించారు. కాలనీలో చెత్త కుప్పలు పేరుకు పోతున్నాయని, వాటిని తొలగించాలని, భూగర్భ డ్రైనేజీ పైప్ లైన్, రోడ్లు, పార్కులలో చిల్డ్రన్స్ ఎక్విప్‌మెంట్స్, ఓపెన్‌జిమ్ ఏర్పాటు చేయించాలని కాలనీ వాసులు కార్పోరేటర్‌ను కోరారు. కాలనీలో నెలకొన్న సమస్యలను దశల వారిగా పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాలనీలలో ఎక్కడ చెత్త కుప్పలు లేకుండా ఎప్పటికపుడు చెత్తను ఎత్తి వేయించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిజియం రాజగోపాల్, జిహెచ్‌ఎమ్‌సి ఎఇ రాజ్‌కుమార్, కాలనీ ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి, సోమిరెడ్డి, బిజెపి నాయకులు శ్రీధర్‌రావు, మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్ధులకు పండ్లు పంపిణీ - అన్నదానం

**● పుట్టిన రోజున సేవా కార్యక్రమాలతో మానసిక ఆత్మ సంతృప్తి ● మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపుట్టిన రోజున హంగు ఆర్భాటాలతో డబ్బును వృధా చేయకుండా అనాధలు, పేదల మధ్య పుట్టినరోజు జరుపుకొని వారికి తన వంతు సహాయ సహకారాలు అందజేయడం ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ అన్నారు. సామాజిక సేవను ప్రతి ఒక్కరు బాధ్యత స్వీకరించాల్సిన అవ సరం ఉందని ఆయన ఆకాంక్షించారు. యువకుడు సందీప్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెడీ టు సర్వ్ ఫౌండేషన్‌లో వృద్ధులకు అన్నదానం చేసి పండ్లు, బ్రెడ్ పాకెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేపూరి శంకర్ మాట్లాడుతూ ఆహారం అందక ఎంతో మంది పేదలు అనాధలు చనిపోతున్నారని సమాజంలో ఇలాంటి పరిస్థితి రావడం బాదాకకరమన్నారు. పేదలు, అనాధలను ఆదుకోవడానికి ప్రతి ఒక్కరు తన వంతు కృషి చేయాలని కోరారు. పిల్లలు, పెద్దల పుట్టిన రోజులు అనాధాశ్రమాలలో జరుపుకోవడం ద్వారా కొంత మేరకైనా పేదలను ఆదుకున్నట్లు ఉంటుందని శంకర్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు పెద్ది శంకర్, జగడం సుజాత, సామాజిక సేవకురాలు చేపూరి సునీత, చేపూరి సందీప్, మోకా వంశీ, చేపూరి సింధు తదితరులు పాల్గొన్నారు.

## డా.పోడూరి శ్రీనివాస్‌రావు థాయిలాండ్ రికార్డులు..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ః ప్రముఖ చిత్రకారుడు డా.పోడూరి శ్రీనివాస్‌రావు(నిజాంపేట)కు థాయిలాండ్‌లో ప్రపంచరికార్డులు వరించాయి.రచయిత, చిత్రకారుడు, నఖచిత్రకారుడు, రివర్స్‌రైటింగ్ నిపుడుణుడు(మిర్రర్ఇమేజ్)...ఇలా బహుముఖ ప్రజ్ఞ పోడూరి సొంతం!. ప్రగ్యాన్ స్కోర్ మోర్ ఫౌండేషన్ -థాయిలాండ్ నిర్వహించిన వేడుకలో రికార్డులను సొంతం చేసుకున్నాడు పోడూరి. పర్యాటక సంస్థ అధినేత్రి తిప్పవాన్ ,కమ్యూనికేషన్ నిపుణురాలు చెర్రీ చేతుల మీదుగా ఈ రికార్డులను సొంతం చేసుకున్నాడు పోడూరి. వందేమాతరం ను తెలుగు,హిందీ, ఇంగ్లీషులో రివర్స్ రైటింగ్ ప్రక్రియలో రాసి రికార్డులను సాధించాడు. వివిధ రికార్డు సంస్థలు-ఛాంపియన్,ఏషియన్, సుప్రీమ్,జెమ్స్...సంస్థలు 25ప్రపంచ రికార్డులను అందించాయి.హైరేంజ్,మార్వలస్, ఇండియా, ఫేబులస్ రికార్డులను కూడా సాధించాడు.సుమన్,శ్రీకాంత్ లు ఈ రికార్డులను అందించారు.థాయిలాండ్ టాప్ ఎక్సలెన్సీ అవార్డు,ఐస్టార్ లండన్ రికార్డులను పట్టయ థాయిలాండ్‌లో బహుముఖ ప్రజ్ఞాశాలి డా.పోడూరి శ్రీనివాసరావుకు ప్రదానం చేసారు. తనకు ప్రపంచరికార్డులు రావడం పట్ల పోడూరి ఓ పత్రికాప్రకటనలో హర్షం వ్యక్తం చేసారు.

## లింగంపల్లి ఫ్లైఓవర్‌కు ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరు పెట్టాలి

**బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్**



చందానగర్,మేజర్ న్యూస్ : త్వరలో అందుబాటులోకి రానున్న లింగంపల్లి ఫ్లైఓవర్కు తెలంగాణ సిద్ధాంత కర్త, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును పెట్టాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్ డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం నిరంతరం శ్రమించి ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు.ప్రత్యేక రాష్ట్రం సాధించే వరకు మొక్కవోని దీక్షతో కృషి చేసారని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ పేరును వెంటనే ప్రభుత్వం లింగంపల్లి ఫ్లైఓవర్కు పెట్టాలన్నారు. తెలంగాణ మహనీయులను భవిష్యత్తు తరానికి తెలిసేలా ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.నాడు సీఎంగా కేసీఆర్ చేసిన కృషి ఫలితంగా లింగంపల్లి ఫ్లైఓవర్ పనులు ప్రారంభం అయ్యాయని గుర్తు చేశారు. కేంద్రంను ఒప్పించి లింగంపల్లి ప్రజల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు ప్రయత్నం చేశారని రవీందర్ యాదవ్ అన్నారు.

## ఏక్‌మినార్ మసీద్‌ను సందర్శించిన ఎమ్మెల్యే ముఠాగోపాల్




ముషీరాబాద్ డివిజన్ పటాన్‌బస్తీలో రంజాన్ పండుగ పురస్కరించుకుని ఏక్‌మినార్‌మసీద్‌లో మసీద్ సభ్యులను కలసి వారికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజ్,మంచినీరు, ట్రాఫిక్ సమస్యలు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సంబంధిత అధికారలను ఆదేశించారు ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ .బీఆర్ఎస్ నేత ముఠాజైసింహ,స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్‌రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్‌కుమార్, మజీద్ సభ్యులు చాంద్,శివముదిరాజ్,షాయద్ బాయ్,జావిద్ ఖాన్, పర్వేస్, ముచ్చకుర్తి ప్రభాకర్, సర్వర్ జాన్ జాఫర్, సాబీర్,సత్యనారాయణబాబు, శ్రీకాంత్‌యాదవ్ , టిల్లు ,మజీద్ ముస్లీం సభ్యులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో ఎమ్మెల్యే గాంధీ సమీక్ష





శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి, చందానగర్ సర్కిల్, కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆయా డివిజన్లలో నెలకొన్న పలు సమస్యలు, పెండింగ్ పనులు, చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై మంగళవారం జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులతో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ ఆరేకపూడి గాంధీ సమీక్ష సమావేశం నిర్వహించారు. మూడు సర్కిళ్ల పరిధిలోని ఆయా డివిజన్లలలో నెలకొన్న పలు సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలన్నారు. ప్రజల సౌకర్యార్థం ప్రథమ ప్రాధాన్యతగా పనులు చేపట్టాలని, కొత్త ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, శంకుస్థాపన చేసిన పనులలో జాప్యం నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.టెండర్లు పూర్తయిన పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు. పనులలో జాప్యాన్ని సహించే ప్రసక్తే లేదని, పనులు తీసుకొని జాప్యం చేస్తున్న కాంట్రాక్టర్ల పై చర్యలు తీసుకోవాలని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి చేయాలని, కొత్త ప్రతిపాదనలు తీసుకురావాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర అభివృాఎద్దే ధ్యేయంగా పనిచేయాలని పీఏసీ ఛైర్మన్ గాంధీ అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో జిహెచ్ఎంసీ అధికారులు ఈఈ లు దుర్గాప్రసాద్, కెవిఎస్ రాజు, గోవర్ధన్ గౌడ్, డీఈలు ఆనంద్, విశాలాక్షి, దుర్గాప్రసాద్, రమేష్, నిఖిల్, ఏఈలు జగదీష్ , భాస్కర్, ప్రతాప్, ప్రశాంత్, సంతోష్, సంతోష్ రెడ్డి, రాజీవ్, శ్రావణి, సాయి ప్రసన్న, పాల్గొన్నారు.

# వేసవి నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో...!

▶▶ జలమండలి అధికారులకు... కార్పొరేటర్ శ్రవణ్ మొర

▶▶ ప్రజావాణిలో...సమస్యలపై..కార్పొరేటర్ ఫిర్యాదు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ఎండలు దంచి కొడుతున్నాయి...మల్కాజిగిరిలో నీటి కష్టాలు మొదలయ్యాయి...జరా... నీటి కష్టాలు తీర్చండి మహాప్రభో...! అంటూ సోమవారం సైనికపురిలోని జలమండలి డివిజన్ కార్యాలయం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు, కార్పొరేటర్ శ్రవణ్ మొరపెట్టుకున్నారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లాడుతూ...తరచూ నీటి సరఫరాకి అంతరాయం కలగడం వల్ల కాలనీలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, క్రమం తప్పకుండా నీటిని విడుదల చేయాల న్నారు. నీటి సరఫరాలో సమయ పాలన పాటించడం లేదని, నీటి సరఫరాలో ప్రెజర్ తగ్గిందన్నారు. మురికి వాడల్లో డ్రైనేజీ సమస్యలు అధికంగా ఉన్నాయని, ఈ ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలని ఆయన కోరారు.అవసరం ఉన్న చోట సిబ్బందిని, గలఫర్ వాన్ లను పెంచాలని సూచించారు. డ్రైనేజీ పూడిక తీత 24 గంటల్లో చేపట్టక పోవడం వల్ల మళ్ళీ చెత్త మాన్ హెూల్ లలో పడుతోందిదని, చెత్తను వెంటనే తీయించాలన్నారు. నూతన డ్రైనేజ్ పైప్ లైన్ లను వెంటనే ఏర్పాటు చేయాలని, పాడైపోయిన బోర్ల మరమ్మత్తులకు తగిన నిధులు కేటాయించి, వెంటనే మరమ్మత్తులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కుని రావాలన్నారు. వాటర్ టాంకర్ ల సర ఫరా వేగం పెంచాలని, గౌతంనగర్ లో ఫిల్లింగ్ పాయింట్ ఏర్పాటు చేయాలని, చలివేంద్రాల కు నీరు ఉచితంగా సరఫరా చేపట్టాలన్నారు. అధికంగా వస్తున్న ఉన్న తాగునీటి బిల్లులను వెంటనే సవరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్, సునీల్ యాదవ్, నందుయాదవ్, వేణు యాదవ్,మురళి గౌడ్,జై కృష్ణ, రమేష్, మాధవ్ యాదవ్, గౌతంనగర్ డివిజన్ నాయకులు లక్ష్మణ్, వెంకట్ యాదవ్, మంజు ల, అద్వైట్ కుమార్,సతీష్, స్వామి వాటర్ వర్కర్స్ అధికారులు జనరల్ మేనేజర్ సునీల్, డిజిఎంలు రాజు,ఆశ్రీత, మేనేజర్లు నవీన్,వాజపేయినగర్ నవీన్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో...అదే విధంగా జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయంలో డీసీ రాజు అధ్య క్షతన సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్ర మానికి కార్పొరేటర్ శ్రవణ్ హజరైనారు. విద్యుత్ తీగల నడుమ ఉన్న చెట్ల కొమ్మల ను కొట్టించాలని, బాలసరస్వతీనగర్ లో నాలా పనులు చేపట్టాలని,దోమల నియంత్ర ణకు తగు చర్యలు తీసుకోవాలని, ఓల్డ్ మల్కాజిగిరిలో శానిటైజేషన్ పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కార్పొరేటర్, డీసీ రాజును కోరారు.

# ప్రతీ చోట సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తున్నాము

## – బాలానగర్ ఏసీపీ హనుమంత్‌రావు



ఎర్రగడ్డ..మేజర్ న్యూస్.. ప్రజల రక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా పోలీసు శాఖ సిబ్బంది పగలు రాత్రిళ్ళు చేస్తున్న కృషికి అండగా ఉంటు నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకంగా మారుతున్నాయని బాలానగర్ ఏసీపి హనుమంత్‌రావు వెల్లడించారు. డివిజన్ పరిధిలోని శ్రీ మహాంకాళి,సాయిశివ హనుమాన్ దేవాలయం కమిటి వారు ఏర్పాటు చేసుకున్న 16 సీసీ కెమెరాల ఫుటేజ్ రికార్డింగ్ స్క్రీన్ అలాగే ఛత్రపతి శివాజి నగర్‌లో గల నల్ల పోచమ్మ ఆలయం కమిటీ వారితో పాటు బస్తీ వాసులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఏసీపి హనుమంత్‌రావు సనత్‌నగర్ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్‌తో కలిసి సోమవారం సాయంత్రం పరిశీలించారు. అనంతరం ఏసీపి మాట్లాడుతూ దొంగతనాలు అలాగే నేరాలకు పాల్పడుతున్న వారికి సీసీ కెమెరాలు ఎక్కడ ఉన్నాయో అంటు భయం పుడుతున్న సందర్భాలు సోషల్ మిడియా ద్వార మనం ఎన్నో చూస్తున్నాము. నేరాల నియంత్రణలో కీలకంగా మారుతున్న సీసీ కెమెరాలను పీఎస్ పరిధిలోని ప్రతీ బస్తీలలో, కూడల్లలో ఏర్పాటు చేయాలని పోలీసు శాఖ కృషి చేస్తుంది. సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు అవకాశం ఉన్న వ్యాపారస్తులు, ఇంటి యజమానులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఏసీపి ప్రజలకు సూచిస్తు కెమెరాల అమర్చుకున్న వారిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ ఎస్సై హరీష్ , పోలీసు సిబ్బంది, శ్రీ మహాంకాళి టెంపుల్ కమిటీ కోశాధికారి శ్రీనివాస్ గుప్త, సభ్యులు ఆనంద్ యాదవ్, ఛత్రపతి శివాజి నగర్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాను, దేవప్ప, శ్రీకాంత్, రాజు, రూపేష్ , భరత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి విజయోత్సవ సంబరాలు





హయత్ నగర్, మేజర్ న్యూస్: ఉమ్మడి మెదక్–నిజామాబాద్– ఆదిలాబాద్– కరీంనగర్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలు బిజెపి అభ్యర్థి మల్కా కొమురయ్య ఘన విజయం సాధించారు. ఈ సందర్భంగా హయత్ నగర్ లో బిజెపి డివిజన్ అధ్యక్షుడు గంగానే శ్రీను ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని బాణాసంచా కాల్చి, కార్యకర్తలకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి, జిల్లా నాయకులు జంజ్య నాయక్, డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, గంగాని రాము, జనార్ధన్, వస్పురి వెంకటేష్, బాలు, సురేష్, శక్తి సింగ్, శ్రీధర్, కృష్ణ, నర్సింహా, అరుణ్, బీజేవైఎం అధ్యక్షులు ప్రేమ, భారత్, విష్ణు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రినగర్ ఫేజ్ –4 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మనోజ్ గౌరిశెట్టి



వనస్థలిపురం,మేజర్ న్యూస్: బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని గాయత్రినగర్ కాలనీ ఫేజ్ - 4 కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులుగా మనోజ్ గౌరిశెట్టి ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన కాలనీ సర్వ సభ్య సమావేశంలో కాలనీ సంక్షేమ సంఘం కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మనోజ్ గౌరిశెట్టి, ప్రధాన కార్యదర్శిగా రవికిరణ్, ఉపాధ్యక్షునిగా సుధాకర్, కోశాధికారిగా లక్ష్మీ లక్కరాజు, సహాయ కార్యదర్శిగా వెంకటేష్, సభ్యులుగా శ్రీనివాస్‌రెడ్డి, గిరిష్‌రెడ్డి, సలహాదారులుగా రామకృష్ణగౌడ్, శ్రీనివాస్ రాపోలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మనోజ్ గౌరిశెట్టి మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్న కాలనీ వాసులకు నిరంతరం అందుబాటులో ఉంటు కాలనీ అభివృద్ధితో పాటు, కాలనీ వాసుల సంక్షేమం కోసం ముందుకు సాగుతామన్నారు. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికపుడు ప్రజా ప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు.

సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

అల్వాల్, ఉప్పల్

ఆసక్తి గల అభ్యర్థులు

సిటీ ఇన్‌చార్జ్ : నాగభూషణం, హెచ్ఆర్

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# ఎమ్మెల్సీగా మల్క కొమరయ్య విజయం హర్షణీయం

● ఉపాధ్యాయులకు, బిజెపి కార్యకర్తలకు వందనాలు ● మేధావి వర్గానికి చెందిన అధ్యాపకులు బిజెపి వైపే ● ఇక రాష్ట్రంలో ఏ ఎన్నికైనా బిజెపిదే గెలుపు ● భవిష్యత్తులో సైతం తెలంగాణలో బిజెపి అధికారం ● రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి



కూకట్ పల్లి, మేజర్ న్యూస్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ గా గెలుపొందిన మల్కా కొమురయ్య విజయం అభినందనీయమని రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యదర్శి చెన్నమనేని స్రవంతి అన్నారు. ప్రముఖ విద్యావేత్త, సామాజికవేత్త మల్క కొమురయ్య ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా వారికి హృాదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు, ఉపాధ్యాయ సంఘాలకు, తెలంగాణ ప్రజలకు బీజేపీ విజయానికి కృాఎషిచేసిన కార్యకర్తలకు, ప్రతిఒక్కరికీ హృాఎదయపూర్వక ధన్యవాదములు తెలిపారు. ఏ ఆకాంక్షల కోసమైతే, ఉపాధ్యాయులు బీజేపీని గెలిపించారో వాటి సాధనకు బీజేపీ కృాఎషిచేస్తుందన్నారు. సమాజంలో మేధావివర్గంగా పనిచేస్తున్న అధ్యాపక వర్గం భారతీయ జనతా పార్టీ వైపే ఉందని నిరూపితమైందన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగిన భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం ఖాయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆరు గ్యారెంటీల హామీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుందని,



ఇప్పటికైనా ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడం ఖాయమని చెన్నమనేని స్రవంతి దీమా వ్యక్తం చేశారు.

# లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

## ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకోవాలి : జనసేన పార్టీ ఇంచార్జి డా.మాధవరెడ్డి



హాఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు జనసేన పార్టీ కృాఎషి చేస్తుందని ఆ పార్టీ ఇంచార్జ్ డాక్టర్ మాధవరెడ్డి అన్నారు.మంగళవారం లింగంపల్లి అండర్ పాస్ బ్రిడ్జి పనులను ఆయన పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులు నిదానంగా సాగుతుండటంతో ప్రజలు, వాహనదారులు రోజూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.పనులను వేగవంతం చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని ఆయన డిమాండ్ చేశారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం తగిన చర్యలు తీసుకుని, సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. వ్యర్థ పదార్థాలను తొలగించి, రహదారులను శుభ్రంగా ఉంచాలన్నారు.రోడ్డు విస్తరణ చేపట్టకుండా 40 అంతస్తుల హైరైజ్ టవర్లకు అనుమతులు ఎలా ఇచ్చారని ఆయన ప్రశ్నించారు.శేరిలింగంపల్లి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు జనసేన పార్టీ నిరంతరం పోరాడుతుంది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి జనసేన నాయకులు ఉలిసి శ్రీనివాసరావు,రాహుల్, రామాంజనేయులు , సాయి వెంకట్రావు, అడ్డాల భూలోకరావు,సురేష్,జన సైనికులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి ఇంజనీర్ల కృషి అపారమైంది

## వరల్డ్ ఇంజనీర్స్ డే సందర్భంగా ఈఎస్ఐ డైరెక్టర్ రామేశ్వరం

హైదరాబాద్ నిజ న్యూస (సిటీ ప్రతినిధి): ప్రపంచ ఇంజనీరింగ్ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 4న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ అఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి. రామేశ్వర్ రావు అన్నారు. యునెస్కో మరియు ప్రపంచ ఇంజనీరింగ్ సంస్థల సమాఖ్య (వరల్డ్ ఫెడరేషన్ అఫ్ ఇంజనీరింగ్ ఆర్గనైజేషన్ () ప్రతి ఏటా మార్చ్ 4న ఇంజనీరింగ్ రోజుగా జరుపుకోవాలని ప్రతి ఇంజనీర్ గుర్తుంచుకోవాలన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ ఇంజనీరింగ్ డే థీమ్ ఇంజనీరింగ్ ద్వారా మన స్థిరమైన భవిష్యత్తును రూపుదిద్దుకోవడం అంటే, ప్రతిదేశం సుస్థిర అభివృాఎద్ధి లక్ష్యాలను చేరుకోవాలంటే ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమైనదని గుర్తుంచుకోవాలన్నారు. ఇంజనీరింగ్ విద్యలో ఇప్పటికే ఎన్నో విభాగాలున్నాయని, ప్రజలకు అవసరమైన మెరుగైన భవిష్యత్తును ఆవిష్కరించడంలో ఇంజనీర్లు పోషించే కీలక పాత్రను గుర్తించడానికి ఈ దినోత్సవాన్ని జరుపుకోవడంలోని గొప్పతనాన్ని గుర్తించాలని రామేశ్వర రావు అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో వివిధ డివిజన్స్ కు చెందిన ఇంజనీర్లతో మంగళవారం 4-3-3025 న జరిగిన సమావేశంలో నాటి పురాతన కాలంలో మనిషి చక్రం కనిపెట్టిన రోజునే ఇంజనీరింగ్ అనే ఒక నూతన ఆవిష్కరణ ఏర్పడిందన్నారు. గడిచిన వందల వేల సంవత్సరాల్లో ఈజిప్టు పిరమిడ్స్ తో సహా వేలాది అద్భుతాలను ప్రపంచ వ్యాప్తంగా ఇంజనీర్లు సృాఎష్టించారని, ఇంజనీరింగ్ మార్వెల్స్ గా చెప్పుకునే అనేక సాక్ష్యాలు మనముందు ఉన్నాయన్నారు. సుస్థిర అభివృాఎద్ధి సాధనలో కొత్త ఆవిష్కరణల కోసం నిత్యం కృాఎషి చేస్తూనే, అనేక పరిష్కారాలకు కూడా దిక్సూచిగా వ్యవహరిస్తూ ప్రపంచ సంక్షేమాన్ని ముందుకు తీసుకెళ్లే ఇంజనీరింగ్



వ్యవస్థ భవిష్యత్తులో మరింత బలోపేతం చేయడానికి యువ ఇంజనీర్లు రావాల్సిన అవసరం ఉందన్నారు. మనిషికి అవసరమైన స్వచ్ఛమైన నీరు, సమర్థవంతమైన రవాణా, బలమైన మౌలిక వసతుల పరిష్కారాల అభివృాఎద్ధిలో యువ ఇంజనీర్లు కృాఎషి చేసి భారత దేశ ప్రతిష్టను ప్రపంచానికి చూపెట్టాలన్నారు. స్మార్ట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ పై జి. నరేష్, క్లయిమేట్ ఛేంజ్ పై అనిత అగర్వాల్, అడ్వాన్స్ టెక్నాలిజీపై డాక్టర్ సాగర్, డిజిటల్ ట్రాన్స్ఫర్ మేషన్ పై పి. సాయి కిశోర్, స్మార్ట్ బిల్డింగ్స్ అండ్ రోడ్స్ పై సి.హెచ్ తిలక్, క్లీన్ ఎనర్జీ పై ఎం. శ్రీకాంత్, ఇన్ఫర్మేషన్ టెక్నాలిజీ పై జ్యోతి మరియు సౌమ్య, ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ మెషిన్ లెర్నిగ్ పై మోహన్, వాటర్ రిసోర్స్ పై డాక్టర్ మోహన్ తదితరులు మాట్లాడారు తదితరులు మాట్లాడారు. ఇంకా సమావేశంలో ఇంజనీర్లు కె.జె. అమరనాథ్, డి.శ్రీధర్ బాబు, డాక్టర్ కృాఎష్ణ మోహన్ రావు, రాజశేఖర రెడ్డి, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఐవీఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్‌గా కోటగిరి శ్రీధర్ నియామకం



హయత్ నగర్, మేజర్ న్యూస్ః తెలంగాణ ఐవీఎఫ్ అడ్వకేట్, లీగల్ సెల్ కన్వీనర్ గా కోటగిరి శ్రీధర్, కో కన్వీనర్స్ గా బాదం జగదీష్, హేమంత్ ప్రవీణ్ నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఐవీఎఫ్ న్యూఢిల్లీ అధ్యక్షుడు అశోక్ అగర్వాల్, ఐవీఎఫ్ అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ గంజి రాజమౌళి గుప్తా, ఐవీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త నియామక పత్రాలను అందజేశారు.

## మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ




హయత్ నగర్, మేజర్ న్యూస్: మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఐదుగురు పేద మహిళలకు కేఫ్ నీలోఫర్ బాబురావు చేతుల మీదుగా టిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా అందజేశారు. మంగళవారం నాగోల్ పిబిఆర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ సంతోష్ కి కుట్టుమిషన్లు అందజేసినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఐవిఎఫ్ ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, మహిళా అధ్యక్షురాలు మంజుల, కుట్టుమిషన్లు అందుకున్న మహిళలు రోజా, సుమ, గీత, శ్వేత, విద్య తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తా

**- జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి**



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎవరు అడ్డుపడిన అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు. మంగళవారం ఆయన డివిజన్ పరిధిలోని హయత్ నగర్ ప్రాంతం వివేకానంద నగర్ కాలనీ, జడ్జెస్ కాలనీ, వీరన్న గుట్ట శిరిడి సాయి నగర్ కాలనీ, పవనగిరి కాలనీ పేస్-3 లో ఆయన మార్నింగ్ వాక్ నిర్వహించి సమస్యలపై ఆరా తీశారు. అయ్యా కాలనీలో మంజూరైన పనులు వెంటనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సైది రెడ్డి, పవన్, నర్సింహ్మా యాదవ్,హరి ప్రసాద్,పుష్ప లతా,సాయిలు గౌడ్,సత్యపాల్ రెడ్డి, మాధవ్ రెడ్డి,విజయ్ భాస్కర్ రెడ్డి,శ్యామ్ సుందర్ రెడ్డి,ఆకుల సత్యం,కోటయ్య, నవీన్ రావు, వెంకట్ రమణ గౌడ్, నరసింహుడు,రమేష్ చారి,ఎల్లారెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి,సాయిరామ్ గౌడ్ మరయు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలపై సదస్సు




హయత్ నగర్, మేజర్ న్యూస్: హైపర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మంగళవారం విద్యార్థులకు ఏవియేషన్ రంగంలో ఉపాధి అవకాశాలపై కెరీర్ గైడెన్స్ సెల్, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో డాక్టర్ భాను ప్రసాద్ హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కెరీర్ గార్డెన్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ దుర్గాప్రసాద్, కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ నరసింహ, మక్లా టి ఎస్ కే సి కోఆర్డినేటర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వన్ నేషన్ – వన్ డేటాకు అపార్ ఐడీ తప్పనిసరి

**▶▶ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ ▶▶ అపార్ ఐడీ నమోదు శిక్షణకు సహకరిస్తాం : వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి**

**▶▶ అంబేద్కర్ వర్సిటీలో అపార్ అమలు అనే అంశంపై ముగిసిన రెండు రోజుల సదస్సు**



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): తెలంగాణ నుంచి జాతీయ స్థాయిలో డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ 75 శాతం విద్యార్థులకు ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ (అపార్)ఐడీ క్రియేట్ చేయడంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం, తెలంగాణలోని ఇతర యూనివర్సిటీ లకు మార్గదర్శిగా నిలవడం గర్వంగా ఉందని ఉన్నత విద్యా మండలి కార్యదర్శి శ్రీరాం వెంకటేష్ పేర్కొన్నారు. డిజీ లాకర్, అకాడమిక్ బ్యాంక్ అఫ్ క్రెడిట్ (ఏబీసీ), అపార్ ఐడీ వంటివి విద్యార్థి తాను చదువుకున్న విద్యా సంబంధిత విషయాలకు సంబంధించి కీలకమైన అంశాలుగా ఆయన అభివర్ణించారు. విద్యార్థి తన విద్యాభ్యాసం పూర్తి చేసుకున్నాక ఉద్యోగం కోసం ఏ సంస్థ దగ్గరకు వెళ్ళినా సెర్టిఫికేట్ల పరిశీలన సులభం అవుతుందని, ఆ సర్టిఫికేట్ ఒరిజినల్ హా, లేక ఫేక్ సర్టిఫికేట్ హా, అనేది కూడా ఎలాంటి ఖర్చు లేకుండా తేలిపోతుందని వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా తెలంగాణ లోని అన్ని విశ్వవిద్యాలయాల్లో అపార్ ఐడీ లను రూపొందించి విద్యార్థులకు సహాయకారిగా నిలవడానికి అవసరమైన శిక్షణ కోసం ఆర్థికపరమైన సహాయాన్ని అందించడానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి అండగా నిలవనుందని ప్రొ. శ్రీరాం వెంకటేష్ వెల్లడించారు. త్వరలోనే తెలంగాణలోని అన్ని ప్రైవేట్ విద్యా సంస్థలకు కూడా ఆయా విశ్వవిద్యాలయాల పరిధిలోని కళాశాలలకు అపార్ ఐడీ నమోదుపై అవగాహన పెంపొందిస్తూ శిక్షణను ఇవ్వనున్నట్లు వెల్లడించారు. డా. బి. ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ (సి.ఎస్.టి.డీ), తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో అపార్ అమలు అనే అంశంపై సోమ, మంగళ వారాల్లో నిర్వహించిన రెండు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఘంటా చక్రపాణి మంగళవారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అపార్ ఐడీ నమోదు, అవగాహన పెంపొందించడానికి, శిక్షణను ఇవ్వడానికి అవసరమైన సాంకేతిక పరమైన పరిజ్ఞానాన్ని అందించడానికి డా. బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం సిద్ధంగా ఉందని వీసీ ప్రొ. ఘంటా చక్రపాణి వెల్లడించారు. ప్రభుత్వ సంస్థలకు నామ మాత్రపు రుసుముతో, ప్రైవేట్ విద్యా సంస్థలకు ఉన్నత విద్యా మండలి నిర్దేశించిన ప్రకారం రుసుముతో శిక్షణ కార్యక్రమాలు సీఎస్టీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తామని ప్రకటించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సెంటర్ ఫర్ స్టాఫ్ ట్రైనింగ్ అండ్ డెవలప్మెంట్ (సి.ఎస్.టి.డీ) డైరెక్టర్ డా. పరాంకుశం వెంకటరమణ మాట్లాడుతూ సదస్సు లో రెండు రోజుల పాటు ఇచ్చిన శిక్షణా తరగతుల వివరాలను సెషన్స్ వారీగా వివరించారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ ఇండియా కార్పొరేషన్ (న్యూఢిల్లీ) అధికారులు రోహిత్ సింగ్, రోహిత్ కశ్యప్, రవి పాండే,హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం అధ్యాపకులు ప్రొ. రాజశేఖర్, అంబేద్కర్ వర్శిటీ కంప్యూటర్ సెంటర్ ఇంచార్జ్ వసంత్ కుమార్ తదితరులు పాల్గొని అపార్ ఐడీ రూపకల్పన, ఆవశ్యకతపై గత రెండు రోజులుగా అవగాహన కల్పించారు. రెండు రోజుల పాటు నిర్వహించిన ఈ సెమినార్ లో తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయులు, కళాశాల విద్యాశాఖ, ఇంటర్మీడియట్ బోర్డు, టెక్నికల్ ఎడ్యుకేషన్ విభాగాల నుంచి హాజరైన 60 మంది ప్రతినిధులు తమ అనుభవాలను, సమస్యల పరిష్కారానికి అవసరమైన మెళకువలు నేర్చుకున్నట్లు వివరించారు. ఈ సెమినార్ లో పాల్గొన్న వారికి సెర్టిఫికేట్ల ప్రధానం చేశారు.



# బార్బీక్యూలో మటన్ ప్రియులకు ప్రత్యేక ఉత్సవం

**- మటన్ రుచుల విందు 'లజీజ్-ఈ-గోశ్త్' - ఈ ఫెస్టివల్ మార్చి 3 నుంచి ఏప్రిల్ 6 వరకు..**



హైదరాబాద్, మేజర్ న్యూస్: మటన్ ప్రియుల జిహ్వ చాపల్యాన్ని తీర్చేందుకు బార్బీక్యూ నేషన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో 'లజీజ్–ఈ–గోశ్త్' పేరుతో ఫుడ్ ఫెస్టివల్ ప్రారంభించామని బార్బీక్యూ నేషన్ హాస్పిటాలిటీ లిమిటెడ్ సీడీవో మాన్సూర్ మెమోన్ తెలిపారు. ఈ ఫుడ్ ఫెస్టివల్ మార్చి 3 నుంచి ఏప్రిల్ 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. ఈ విందులో మటన్ ప్రియులకు అరుదైన వంటకాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ విందు మటన్ మారగ్ సూప్తో ప్రారంభమవుతుందన్నారు. స్టార్టర్స్లో ఖీమా కలేజి, మటన్ ఖీమా పావ్, గలౌటీ కబాబ్, మటన్ శేఖావతి సీఖ్, మటన్ రాన్ వంటి స్పెషల్స్ అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రధాన వంటకాలలో మృదువైన మసాలాలతో హైదరాబాదీ మటన్ హలీం, నిహారి గోశ్త్, షాహీ మటన్ ఖోర్మా, హైదరాబాదీ జాఫ్రాని మటన్ దమ్ బిర్యానీ వంటి రుచులను ఆస్వాదించవచ్చని తెలిపారు. ఈ విందును అత్యంత మధురంగా ముగించేందుకు ఫ్రూట్ కస్టర్డ్ (పాలు, కస్టర్డ్ పౌడర్, తాజా పండ్లతో చేసిన క్రీమీ డెజర్ట్), షీర్ ఖుర్మా (తాజా పాలతో, సేమియాతో తయారైన సంప్రదాయ స్వీట్) వంటి రుచికరమైన మిఠాయిలు కలవన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన కేసర పిస్తా కుల్ఫీ, హనీ ఆల్మండ్ %డ% డేట్స్ కుల్ఫీ వంటి కుల్ఫీలు ఈ విందుకు మరింత విశిష్టతను ఇస్తాయన్నారు. బార్బీక్యూ నేషన్ ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ.. రెస్టారెంట్ మంత్రముగ్ధంగా అలంకరించబడిందన్నారు. ఈ ఫెస్టివల్ అనుభూతిని పెంచేందుకు థీమ్కు అనుగుణంగా వేషధారణలో ఉన్న సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వినోద కార్యక్రమాలు కూడా భోజన అనుభూతిని మరింత ఆనందదాయకంగా మార్చుతాయని తెలిపారు.ఈ ఫుడ్ ఫెస్టివల్ ద్వారా అతిథులకు విభిన్నమైన, తాజాదనంతో కూడిన డైనింగ్ అనుభూతిని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు.

# మానవసంబంధాల విలువను తెలిపే.. సోమశిల తిరుపాల్ 'తరమెల్లిపోతుంది'కవిత్వం!




ముషీరాబాద్/రవీంద్రభారతి మేజర్న్యూస్ : సోమశిల తిరుపాల్ మంచి గాయకుడు. సాహితీకార్యక్రమాల నిర్వాహకుడు. అభ్యుదయ భావాలతో సుదీర్ఘకాలంగా సహజీవనం చేసారు. గ్రామీణ మూలాలు బలంగా ఉన్న ఈ కవి తన కవిత్వంలో మానవసంబంధాల విలువను వొంచాడు! మౌనంగా, మితభాషిగా ఉండే తిరుపాల్ అంతరం గంలో కవిత్వభానోదయం ఉందనే విషయం మనం గుర్తుపట్టలేము !44కవితలు 120పేజీల్లో కన్పిస్తాయి. కవితాశీర్షికలు కూడా బావున్నాయి. లోతైన ఆర్ద్రమైన భావాలు మనల్ని వెంటాడుతాయి. మచ్చుకు కొన్ని ఇలా....కాలమేదైనా..కర్మ ఏదైనా కరువులొచ్చేది కష్టజీవులకే! అప్పుడూ.. కరువులను ధిక్కరించీ పల్లెలనొదిలీ పట్నమెచ్చింంద్రు(పేజీ17)..కరోనా వల్ల తిరిగి పల్లె బాట పట్టే కష్టజీవుల వెతలను కవి వివరించిన తీరు మనల్ని కలచివేస్తాయి.తలమీద చెయ్యిబెడితే తల్లి అవుతుందంట,కడుపుమీద కాలుబెడితే కొడుకు పుడతడంట,నిమ్మకాయలు కొండునగడితే నిమ్మలంగా తల్లి నీల్లాడునంట(పే24) ..అంటూ మాయదారి స్వాముల కనికట్టు విద్యలు బూటకమని ఆగ్రహం వ్యక్తం చేసాడు కవి. మాయలే ఉంటే కరోనాను మాయం చేయలేరా? అని ప్రశ్నిస్తున్నాడు.కవి. ప్రజల్లో శాస్త్రీయత పెరగాలనే సందేశాన్ని ఇస్తున్నాడు కవి. మాయలు మంత్రాలపైకవి ఆగ్రహం మనల్ని సన్మార్గంలో నడుపుతుంది.ఎముకలను పిండిగామార్చి రెక్కలను యంత్రాలుగా తిప్పినెర్రలు వారిన నేలలో బంగారం పండించి రాతినేలలో రత్నాలు మొలిపించిరి చాలీచాలని గంజిమింగిన అన్నదాతల కోసం కొండంత అండనుఅందజేసిన అక్షర ఆయుధాలవి.కదలాలి నేటి కవులు కలాలు అలనాటి పదాల దారుల్లో(పే52)..కవులు సన్మానాలకు,అవార్డులకు పరుగులు పెట్టకుండా,పలుచని కవిత్వం రాయకుండా రైతులకోసం,కష్టజీవుల కోసం, సమాజం కోసం కవిత్వం రాయాలని కవి సూచిస్తున్నాడు. భక్తి ఓ నమ్మకం.సైన్స్ వాస్తవం(పే100),మూఢభక్తి సొంత బిడ్డల్ని బలితీసుకున్న వాస్తవ ఘటనకు స్పందించి కవి ఈ కవిత రాసాడు.కొండ ముదిరి ఊసరవెల్లి అయినట్లూ..భక్తి ముదరీ నెత్తురు అయ్యింది అంటాడు కవి తిరుపాల్!సోమశిల సొగసులు ఆనాటి గురుతులు గుర్తుచేస్తూ పాత ఊరు అనే కవితతో ఈ కవితాసంపుటి ముగుస్తుంది. పాత ఊరు మునిగిపోయే ఓరన్న..ఏరువచ్చి తీరు మారే మా పల్లె(పే116)..అంటూ తన పల్లె గూర్చిన ఆర్ద్రమైన కవిత్వాన్ని కవి అక్షరీకరించారు. .తిరుపాల్ కవిత్వమంతా మనిషి తనం కోసం మనుసున్న ఓ సామాన్యుడు గుక్కపట్టి దుఃఖించిన వైనం మనల్ని కలచి వేస్తుంది!

# 8న మహిళలకు మద్దతుగా వాకథాన్ ..

## ఓజిఎస్హెచ్ సభ్యుల వెల్లడి




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : మహిళలపై జరుగుతున్న దాడులు, హింస వారి ఆరోగ్యం పై ప్రభావాన్ని చూపుతాయని ది ఆబ్స్టేట్రిక్స్ , గైనెకోలాజికల్ సొసైటీ అఫ్ హైదరాబాద్ ( ఓ జి ఎస్ హెచ్) అధ్యక్షులు డాక్టర్ ఎస్ శాంతకుమారి అన్నారు. మంగళవారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో ఓ జి ఎస్ హెచ్ సెక్రెటరీ డాక్టర్ మంజుల, మాజీ అధ్యక్షులు డాక్టర్ జి జమున దేవి లతో కలిసి ఆమె మాట్లాడారు. ఈనెల 8న మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ధీరా పేరిట వాక్ దాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం 6:30 గంటలకు హెచ్ఎండిఏ గ్రౌండ్ నుంచి ప్రసాద్ ఐమాక్స్ పక్కన ఉన్న అంబేద్కర్ స్టాచ్యూ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఫ్రీ రిజిస్ట్రేషన్ సదుపాయం ఉన్నందున అందరూ పాల్గొనవచ్చునని చెప్పారు. ముఖ్య అతిథులుగా మంత్రి సీతక్క, ఐఏఎస్ జయేష్ రంజన్ తదితరులు పాల్గొంటున్నారని వెల్లడించారు. మహిళలకు జరిగే శారీరక, మానసిక, హింసల పై అవగాహన కల్పించడమే తమ ఉద్దేశమని అన్నారు. ఈ సందర్భంగా వాక్ దాన్ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత : శంభీపూర్ క్రిష్ణ

దుండిగల్ మేజర్ న్యూస్ : దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని శంభీపూర్ క్రిష్ణ అన్నారు. మంగళవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి కళ్యాణము జాతర మహోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ జాతర మహోత్సవంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంగరంగ వైభవంగా జరుగుతున్న బోనాల జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి కృపాకటాక్షలతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి : ప్రధాన కార్యదర్శి కే రాజి రెడ్డి




కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :టి జి ఎస్ ఆర్ టి సి ఎస్ డబ్ల్యూ యు ఐ ఎన్ టి యు సి హైదరాదాద్ రీజినల్ కౌన్సిల్ సమావేశం టీఎస్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం ఐఎన్టీయుసీ ఆఫీస్ నారాయణగూడలో జరిగింది. ఈ సమావేశానికి కె.రాజిరెడ్డి ప్రధాన కార్యదర్శి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రేస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కార్మికుల పెండింగ్ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ రావడం శుభ పరిణామన్నారు. 2013 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ బాండ్ల డబ్బులు చెల్లించడాన్ని 1 ఏప్రిల్ 2017 నుండి పెండింగ్ లో ఉన్న వేతన సవరణ అమలు చేయడాన్ని , కారుణ్యనియామాకాలు మరియు మెడికల్ అన్ ఫిట్ అయిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వడానికి స్వాగతిస్తున్నామన్నారు. సిసిఎస్ సమస్య పరిష్కరించాడాన్ని, ఈపీఎఫ్ నుండి వచ్చిన డిమాండ్ నోటీసుల కు డబ్బులు చెల్లింపులు జరుగుతున్నాయి అన్నారు. నిలిపి వేసిన ఫెస్టివల్ అడ్వాన్స్ పెంచి చెల్లించడాన్ని స్వాగతిస్తూ, కాంగ్రేస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి యూనియన్ల పునరుద్ధరణ ,ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం. రిటైర్ అయిన వారికి టెర్మినల్ బెనిఫిట్స్ తో పాటు 2017 వేతన సవరణ ఫిక్షేషన్ చేసి అరియర్స్ చెల్లించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.విద్యుత్ బస్సుల పథకంలో మార్పులు చేసి ఆర్టీసీలకే సబ్సిడి రాయితీలు ఇచ్చి డ్రైవర్ల గ్యారేజి సిబ్బందికి న్యాయం చేయాలని అన్నారు .ఆర్టీసీలో ఔట్ సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి రెగ్యులర్ నియాకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికులపై పెంచుతున్న పనిభారాలను తగ్గించాలి, వేధింపులు కక్షసాందింపులు అక్రమ సస్పెన్షన్లను ఆపాలన్నారు. సమస్యలు 24 మార్చి2025 లోపు పరిష్కారించాలని అటు ప్రభుత్వానికి మరియు ఆర్టీసీ యాజమాన్యానికి అప్పీల్ చేశారు. అబ్రహాం వైస్ చైర్మన్ మాట్లాడుతు 25 మార్చి2025 నాడు డా:సంజీవ రెడ్డి జాతీయ అద్యక్షులు ఐఎన్టీయుసి అద్యక్షతన జరుగుతున్న రాష్ట్ర విస్తృాఎత స్తాయి జనరల్ బాడి మీటింగ్ ను విజయవంతం చేయాలని పిలువు నిచ్చారు. డి.గోపాల్ అడిషినల్ జనరల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు ఆర్టీసీ యాజమాన్యం 24 మార్చి2025 లోపు సమస్యలు పరిష్కరించనిచో సమస్యల పరిష్కారానికి ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని ప్రకటించారు .ఈసమావేశంలో బి.యాదయ్య. జి.క్రిష్ణగౌడ్,జియావుద్దిన్ రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ జోనల్ కార్యదర్శి జోన్లోని 25 డిపోల నుండి అధిక సంఖ్యలో కార్మికలను హార్రైయ్యే విధంగా చూస్తానని హామి ఇచ్చారు మైదిపట్నం డిపో కార్యదర్శి దినేష్, ఫలక్ నుమ డిపో కార్యదర్శి రివీందర్,ఇబ్రహీంపట్నం డిపో అద్యక్షులు షిరాజ్, కాచిగూడ నుండి కుఫిన్,ముషీరాబాద్ నుండి లింగస్వామి, హాయత్ నగర్ 1 నుండి దశరథ హయత్ నగర్ 2 నుండి ఎస్.జె.యం.రెడ్డి పర్వతాలు,బాల్ రాజ్ పాల్గొన్నారు.

# 40వ వార్షిక వసంతోత్సవం!:శ్రీశాంతికృష్ణ సేవాసమితి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్ న్యూస్ః విశ్వకళావైభవం శీర్షికన శ్రీశాంతికృష్ణ సేవాసమితి(వరంగల్‌జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామం) 40వవార్షికోత్సవాన్ని(వసంతోత్సవం)రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయంగా ఈ సంస్థ తెలంగాణకీర్తిపతాకాన్ని ఎగురవేసిందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు 'విశ్వకళావిరాట్' డా.శాంతికృష్ణఆచార్య ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ మహోత్సవంలో కళాకారులతో పాటు వివిధ రంగాలలో విశిష్టసేవలను అందించిన ప్రతిభావంతులను ఘనంగా సత్కరించారు. డా.వరప్రసాద్(అమెరికా),ఏ.పద్మాచారి, డా.కిరణ్‌కుమార్, మద్దూరి ఆదిత్యశర్మ, కే.కృష్ణారెడ్డి, బొనిగి ఆనందయ్య, పి.శ్రీనివాస్ ఆచారి, వింజరపుగోవిందరావు, డా.శ్రావణి, డా.శ్వేత తదితరులను ఈ వేడుకలోఘనంగా సత్కరించారు. బాలల సంప్రదాయ నృత్యాలు అలరించాయి.సంస్థ 4 దశాబ్దాలుగా సాధించిన విజయాలను, వివిధ రాష్ట్రాల్లో , దేశాల్లో ఇచ్చినప్రదర్శన వివరాలను డా.శాంతికృష్ణఆచార్య సోదాసహరణంగా వివరించారు. ఇది 1100వ కార్యక్రమమని తెలిపారు.

# బిఎన్‌రెడ్డినగర్ ఎస్.ఎఫ్.సి కాలనీలో వనస్థలిపురం స్వర్ణకారుల సంక్షేమ సంఘం నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన

## ముఖ్య అతిథిగా పాల్గొన్న కటికరెడ్డి అరవింద్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలో వనస్థలిపురం స్వర్ణకారుల సంక్షేమ సంఘం వారు నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ శంఖుస్థాపన కార్యక్రమంలో బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బి.ఆర్.ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వర్ణకారుల సమస్యల పరిష్కారం కోసం తన వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా అరవింద్‌రెడ్డి వారికి హామీ ఇచ్చారు. వృత్తి పరంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం విషయంలో అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ ఎనాయకులు మాధవరం నర్సింహ్మారావు, ముద్దగౌని సుమన్‌గౌడ్, నక్క వెంకటస్వామి యాదవ్, రషీద్, చేపూరి శంకర్, బోయపల్లి శ్రీ కాంత్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, కొంగరి నరేష్, సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, జనరల్ సెక్రటరీ నిట్టు కృష్ణ, వెంకటేశ్వర కాలనీ అధ్యక్షులు కృష్ణ, పాపిరెడ్డి కాలనీ అధ్యక్షులు శ్రీ శైలం, వనస్థలిపురం స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు కన్నెకంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు కన్నెకంటి సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శి ముప్పవరం నర్సింహ్మాచారి, సహాయ కార్యదర్శి మారోజు బ్రహ్మాచారి, కోశాధికారి మిట్టపల్లి సాయికుమార్, ప్రచార కార్యదర్శులు బాణాల కిషన్, రామచంద్రోజు ప్రవీణ్‌చారి, కార్యవర్గ సభ్యులు చెన్నోజు సుభాష్, మేడోజు నవీన్‌చారి, పిన్నోజు మల్లేష్‌చారి, చింతల చెర్వు సందీప్‌చారి, తుడిమిల్ల కుషకుమార్, సలహాదారులు కొండపల్లి గిరిబాబు, చెన్నోజు శ్రీ హరిచారి, సభ్యులు లక్ష్మినారాయణ, భద్ర, భూషణ్‌చారి, మహేష్‌చారి, రవిచారి తదితరులు పాల్గొన్నారు.



# హైదరాబాద్‌లో విశ్వం ఎడ్‌టెక్ 18వ స్కిల్ కార్నివాల్ - విద్యార్థులకు అంతర్జాతీయ వేదిక




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : హైదరాబాద్‌లో విశ్వం ఎడుటెక్ ఆధ్వర్యంలో 18వ స్కిల్ కార్నివాల్ ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్ ఈ పి 2020 ప్రకారం ఫైనాన్షియల్ లిటరసీ, ఎంటర్ప్రెన్యూర్షిప్ ప్రోగ్రామ్ ప్రారంభించబడింది. మాజీ పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్ మరియు లోక్ సత్తా పార్టీ వ్యవస్థాపకుడు డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ (ఐఎఎస్) ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ పోటీలో ఐదు రాష్ట్రాల 7,000 పాఠశాలల నుండి ఎంపికైన 300 మంది విద్యార్థులు అబాకస్, వేద గణిత, స్పెల్లింగ్ బీ విభాగాల్లో పాల్గొన్నారు. ఎంపిక ప్రక్రియలో పాఠశాల స్థాయిలో 5 లక్షల మంది, జిల్లా స్థాయిలో 800 మంది, రాష్ట్ర స్థాయిలో మరో 800 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విశ్వం ఎడుటెక్ సీఈఓ హరి చరణ్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి విజేతలను అంతర్జాతీయ పోటీలకు పంపించి, వారి నైపుణ్యాలను ప్రదర్శించేందుకు ప్రపంచ వేదికను అందించనున్నట్లు తెలిపారు. ఎం ఈ పి 2020లో భాగంగా ఆర్థిక అక్షరాస్యత, వ్యాపార నైపుణ్యాల ప్రాధాన్యతను డాక్టర్ జయ ప్రకాష్ నారాయణ నొక్కి చెప్పారు. కంపెనీ వ్యవస్థాపకుడు పి.పి.ఆర్. ప్రసాద్ మాట్లాడుతూ, 21వ శతాబ్దపు నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఎన్ ఈ పి 2020 నైపుణ్య ప్రోగ్రామ్ ద్వారా పాఠశాలలతో భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం 17 ఫ్రాంచైజీలు కలిగి ఉన్న విశ్వం ఎడుటెక్, మూడు సంవత్సరాల్లో 100కి పైగా ఫ్రాంచైజీలు ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది.

# విద్యతోనే మంచి గుర్తింపు

## ఘనంగా బాపు సేవాశ్రమం 77 వ్యవస్థాపక దినోత్సవం




చార్మినార్, మేజర్ న్యూస్:సమాజంలో విద్యతోనే మంచి గుర్తింపు లభిస్తుందని, బాలికలు మంచి క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జియాగూడ డివిజన్ కార్పొరేటర్ దర్శన్ అన్నారు. దూద్బౌలిలోని బాపు సేవాశ్రమం డబ్బై ఏడవ వ్యవస్థాపక దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దర్శన్ మాట్లాడుతూ బాపు సేవాశ్రమంలో నడుస్తున్న విద్యా సంస్థలలో చదువుకున్న ఎంతో మంది ఉన్నత రంగాలలో ఉన్నారని తెలిపారు. బాలిరలు బాగా చదువుకుని బాపు సేవాశ్రమందు, తల్లి దండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. బాపు సేవాశ్రమం అధ్యక్షులు సి.అశోక్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత సంవత్సరం పదివ తరగతి పరీక్షలలో కస్తూరిబా బాలికల హైస్కూల్, బాపు పబ్లిక్ హైస్కూల్లో వంద శాతం విద్యార్థులు ఉత్తీర్ణులు అయ్యారని తెలిపారు. వరకట్నం వివాహాలు జరగటమే బాపూ సేవాశ్రమం ఉద్దేశ్యమని ఆయన తెలియజేశారు. పూర్వ విద్యార్థులను కార్యక్రమంలో సన్మానించారు. బాలికలు ప్రదర్శించిన సాంస్కృాఎతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో బాపు సేవాక్రమం ప్రతినిధులు కె.బాలక్రిష్ణ, కె.నాగేశ్వరరావు, విజయ్ పాల్ పాండేతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సంవత్సరకాలంగా అద్దె చెల్లించలేదు, ఇంటికీ రాలేదు! : బలుసాని వనజ



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ః మలక్‌పేట హౌనెం16-11-511/ఎఫ్/11/ఏ శాలివాహన నగర్ మొదటి అంతస్తులోఅద్దెకు ఉన్న పుస్పలేటి శ్రీనివాస్‌రెడ్డి జూలై 2024నుండి 1మార్చి 2025వరకు రెంట్ ఇవ్వకుండా ,కన్పించకుండా ఇల్లు ఖాళీచేయకుండా వెళ్ళిపోయాడని ఇంటి యజమాని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డు, ఫోన్‌నెంబర్లు ఆధారంగా చిరునామాకా తమ అడ్వకేట్ ద్వారా లీగల్ నోటీస్ పంపినా స్పందనరాలేదని, లెటర్స్ తిరిగి వచ్చాయని అన్నారు. ఈమేరకు మలక్‌పేట పీఎస్‌లో కంప్లైయింట్ ఇవ్వడం జరిగిందన్నారు. స్థానిక కార్పొరేటర్, ఇరుగు పొరుగు సమక్షంలో ఇల్లుఖాళీచేసి మరొక గదిలో సామాన్లు భద్రపరచడం జరిగిందని ఆమె తెలిపారు. నెలలోపు సదరు వ్యక్తి శ్రీనివాస్‌రెడ్డి తన సామాన్లు తీసుకుపోవాలని, లేనిచో తమకు బాధ్యత లేదని బలుసాని వనజ ఓ పత్రికాప్రకటనలో తెలిపారు.

# ఆల్ ది బెస్ట్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 4) :
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పరీక్షల ఏర్పాట్లు పూర్తయ్యాయి. పరీక్షలు ఈ నెల 5వ తేది నుంచి 25 తేదీ వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. విద్యార్థులను ఉదయం 8.15 గంటల నుంచే పరీక్షా హాల్లోకి అనుమతిస్తారు. అయితే, 9 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదని అధి కారులు స్పష్టం చేశారు.లక్షకు పైగా విద్యార్థులు పరీక్షలకు హాజరు :2024-25 సంవత్సరానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 1,26,423 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.